RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :192 | శనివారం నవంబర్ 07, 2026 | పేజీలు 8 | వెల-5

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభిమానంతో 350 కి.మీ. పాదయాత్ర..

కర్నూలు నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సాయన్న!







- కర్నూలు నుంచి హైదరాబాద్ వరకు 350 కి.మీ. పాదయాత్ర పూర్తి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభిమానమే ఈ యాత్రకు కారణం
- సాయన్నకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

2లో

"రేవంత్ రెడ్డి గారు ప్రజల కోసం చేస్తున్న సేవే నన్ను ఈ పాదయాత్రకు ప్రేరేపించింది" -- సాయన్న

దిల్లీలో వాయు కాలుష్యం..

అమల్లోకి మూడో దశ ఆంక్షలు



2లో

దిల్లీ: దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది. దీపావళి పండుగ వేళ వాయు నాణ్యత (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్-ఏక్యూఐ) ప్రమాదకర స్థాయికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ మరిన్ని చర్యలకు ఉపక్రమించింది. కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్)-3ని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. దిల్లీలో గురువారం వాయునాణ్యత 382 మార్కును తాకింది.


తెలంగాణ ప్రజలకు
దీపావళి కానుక..
ఉచిత ప్రయాణం!

- తెలంగాణ వ్యాప్తంగా TGSRTC బస్సుల్లో ఉచిత ప్రయాణం
- హైదరాబాద్ మెట్రోలోనూ ఉచిత ప్రయాణం

2లో

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రూ.8500 ఉన్న నెలవారీ పాస్ ధర రూ.4000కు తగ్గించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రజలపై ప్రయాణ ఖర్చుల భారం తగ్గించి, ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ

ఎన్నికల కంటే..

ప్రజా సమస్యలే

ముఖ్యమని భావించా: సీఎం చంద్రబాబు



కాకుమాను: తుపాన్ల వల్ల కోస్తా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రుఅనతీఘఎబ) అన్నారు. మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం.. ఏరియల్ సర్వే నిర్వహించారు. బాపట్ల, గుంటూరు జిల్లాల పర్యటనకు వెళ్తున్న సమయంలో హెలికాప్టర్ ద్వారా పంట నష్టాన్ని పరిశీలించారు. హెలికాప్టర్‌లో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్లో దిగి.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు చేరుకున్నారు. మురసు తుపానుకు గండ్లు పడిన డ్రెయిన్‌ను పరిశీలించి.. నీటిపారుదలశాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

2లో

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు

వార్షిక బుక్ ఫండ్ 5 నుంచి 10 వేలకు పెంపు



- సివిల్ సర్వీస్ కోచింగ్ విద్యార్థులకు నెల స్టైపెండ్ ను 5 వేల నుంచి 7 వేల రూపాయలకు , ఫౌండేషన్ కోర్స్ విద్యార్థులకు వెయ్యి నుంచి 1500 కు స్టైపెండ్ పెంపు
- మొదటిసారిగా స్టడీ సర్కిల్ పూర్వ విద్యార్థులకు పరీక్ష ద్వారా పునర్ ప్రవేశం- స్టైపెండ్ సౌకర్యం

తెలంగాణ లోని చదువుకున్న నిరుద్యోగ యువత లో చాలామందికి కేంద్ర ప్రభుత్వంలో గాని రాష్ట్ర ప్రభుత్వంలో గాని ఉద్యోగాలు సాధించాలనేది ఒక చిరకాల స్వప్నం. ఆ స్వప్నాన్ని సాధించే దిశగా తెలంగాణ యువత చేస్తున్న ప్రయత్నాలను మరింత ప్రోత్సహించే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 బీసీ స్టడీ సర్కిల్ లలో పోటీ పరీక్షల కు కోచింగ్ ను తీసుకుంటున్న విద్యార్థులకు అందించే స్టైపెండ్ మొత్తాన్ని పెంచామని, ఇది కాంగ్రెస్ నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఆర్థిక చేయూత అని రాష్ట్ర బిసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియచేసారు.

2లో

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట



- విద్య, సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం
- ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- హజ్‌హౌస్ పక్కన అసంపూర్తి భవన నిర్మాణానికి రూ.25 కోట్లు
- మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలు మరింత విస్తృతం: ఉప ముఖ్యమంత్రి భట్టి

2లో

పరిషత్ ఫలితాలు..

28 జిల్లాల్లో 365 కౌంటింగ్ కేంద్రాలు



2లో

అమరావతి: ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీపడ్డ వేల మంది అభ్యర్థుల భవితవ్యం మరి కొన్ని గంటల్లో తేలనుంది. పోలింగ్ ప్రక్రియ ఎంత సజావుగా సాగిందో.. అంతకంటే క్రమ పద్ధతిలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు 28 జిల్లాల్లో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో దాదాపు 30 వేల మందికి పైగా సిబ్బంది ఈ కౌంటింగ్ ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొంటారు. వేల సంఖ్యలో పోలీసు బందోబస్తు కూడా ఈ కౌంటింగ్ కేంద్రాల దగ్గర ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభమయ్యే కౌంటింగ్.. తొలి ఫలితం వచ్చేసరికి కనీసం నాలుగు గంటలు సమయం పడుతుందని

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 07, 2026

సంపాదకీయం

ఇజ్రాయెల్‌తో ఆ ఒక్కదానితోనే మనకు పోటీ!

లోకమంతా తమకు వ్యతిరేకంగా ఏకమైనట్లు భావించే వ్యక్తులూ, దేశాలూ ఏంచేసినా అతిగానే ఉంటుంది. ఇజ్రాయెల్‌ను చూస్తే ఇది స్పష్టంగా కనపడుతుంది. ఈ అతి వల్లే సమస్యలను సరైన కోణంలో చూడటం ఇజ్రాయెల్ ఎప్పుడో మరచిపోయింది. ఇటీవల అక్కడి చట్టసభకు (నెస్సెట్) జరిగిన ఎన్నికల్లో అరబ్ పార్టీలు 19 సీట్లను గెలుచుకోవటం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఘోరమైన అతిగానూ, కుట్రగానూ కనపడుతోంది. విదేశీ డబ్బుతోనే అరబ్బు పార్టీలు ఎన్నికల్లో విజయాన్ని సాధించాయని ఆరోపించారు. అంతటితో ఆగలేదు. ఎన్నికల్లో విదేశీ డబ్బు ప్రభావంపై విచారణ జరిపి, అరబ్బు ప్రతినిధుల గెలుపుపై అనర్హత వేటువేయాలనే కోరికను కూడా వ్యక్తంచేశారు. నెతన్యాహు ప్రభుత్వం వేలాది మందిని చంపి గాజాలో దారుణ మారణహోమానికి పాల్పడినా, ఇరాన్‌పై అక్రమ యుద్ధానికి దిగినా ఆశించిన విధంగా ఎన్నికల్లో ప్రజాతీర్పు రాలేదు. పార్లమెంట్‌లో పాలకకూటమికి అవసరమైన మెజారిటీ దక్కకుండా ప్రజలు తీర్పునిచ్చారు.

ఇజ్రాయెల్ జనాభాలో అరబ్బులు 21.5శాతం వరకూ ఉంటారు. వాళ్లకు 19 సీట్లు రావటంలో అసహజం ఏమీలేదు. ఇజ్రాయెల్‌లోని అరబ్బులు బయట నుంచి వచ్చి అక్కడ స్థిరపడలేదు. అట్లా అనుమతించే ఉదారతను అరబ్బుల విషయంలో ఇజ్రాయెల్ ఎప్పుడూ ప్రదర్శించలేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి విరుద్ధంగా ఇజ్రాయెల్ ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న 1948 మే 14 నాటికి అక్కడ భూభాగాల్లో మిగిలిపోయిన అరబ్బులే నిజమైన భూమిపుత్రులు. వీలైనంత మంది స్థానిక అరబ్బులను ఇజ్రాయెల్ నుంచి బయటికి పంపించటానికి 1948లోనూ, ఆ తర్వాతా ఎన్నిచేయాలో అన్నీ చేశారు. ఊళ్లకు ఊళ్లనే తగులపెట్టారు. జీవనోపాధులను దెబ్బతీశారు. అరబ్బులకు ముఖ్యమైన ప్రతిదాన్నీ ధ్వంసం చేశారు. వందలేళ్ల నాటి నివాస ప్రాంతాలను నామరూపాల్లేకుండా చేశారు. చివరికి దేశం విడిచి శరణార్థులుగా పారిపోయే పరిస్థితిని కల్పించారు. అలా ఎన్ని దారుణాలకు ఒడిగట్టినా ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించుకున్న సరిహద్దుల్లోనే కొన్ని చోట్ల అరబ్బులు మిగిలిపోయారు. దేశాన్ని వీడలేకపోయారు. అట్లా వీడలేని వాళ్ల వారసులే నేటి ఇజ్రాయెల్‌లో ఉన్న అరబ్బులు. ఈ అరబ్బుల్లో ముస్లింలు కానివారూ ఉన్నారు. వారి శాతం మాత్రం జనాభాలో బాగా (2.9) తక్కువ. మొత్తంగా అరబ్బులను అనుమానంగా చూడటం, వారి దేశ విధేయతను శంకించటం చుట్టూనే అక్కడి లికుడ్ పార్టీ రాజకీయాలు తిరుగుతాయి. నెతన్యాహు ప్రధాని అయిన తర్వాత ఈ ధోరణి మరింతగా వెర్రితలలు వేస్తోంది.

ఒక మతానికీ, ఒక సమూహానికీ పెద్దపీటవేసే సంకుచిత జాతీయవాదానికి ఎప్పుడూ దేశం లోపలా బయటా శత్రువులు కావాలి. దేశ సాంస్కృతిక జీవితాన్నీ, మతాన్నీ విచ్ఛిన్నం చేసే వారిగా మైనారిటీలపై శత్రుముద్రలు వేయాలి. దేశ విధేయత లేని సమూహంగా మైనారిటీల గురించి ప్రచారం చేయటం ఇజ్రాయెల్‌కే పరిమితం కాలేదు. దేశభక్తి అంటే మతభక్తే అన్నట్లుగా రాజకీయాలు చేస్తున్న చోట్ల ఇది విస్తృతంగా సాగుతోంది. మతాధిక్యత, జాతి ఆధిక్యత భావజాలంతో కూడిన జాతీయవాదం ఎప్పుడూ ప్రమాదకరమే. కిందటి శతాబ్దంలోనూ ఈ శతాబ్దంలోనూ ప్రపంచంలో హింసాగ్నులకు ఈ వాదమే ప్రేరణ. నియంతలందరూ ఈ తరహా జాతీయవాదంతోనే అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ఇంకా కచ్చితంగా చెప్పుకోవాలంటే ఇలాంటి సంకుచిత జాతీయవాదమే నియంతలను సృష్టిస్తుంది. ఆ తరహా జాతీయవాదంతో ప్రజలను ప్రేరేపించటానికి చరిత్ర రచన చాలా పనికొస్తుంది. ప్రస్తుత ఇజ్రాయెల్ భూభాగాలన్నీ ఒకప్పుడు యూదులవేనని, గాజా, వెస్ట్‌బ్యాంకు కూడా వాళ్లవేనని చెప్పే విధంగా చరిత్ర పుస్తకాలు రూపొందుతాయి. పురాతన గాథలనూ, కథలనూ ఉటంకిస్తూ చరిత్ర రచనను దాని చుట్టూ తిప్పుతారు. అరబ్బులకు ఆ భూభాగాల్లో సమాన స్థానం ఉందనే విషయాన్ని ఏరకంగానూ అంగీకరించరు. పిల్లలకు చిన్నతనం నుంచీ దీన్నే నూరిపోస్తారు. అందుకే జాతి, మత ఆధిక్యత భావాల ఆధారంగా రాజకీయాలు చేసేవాళ్లు మొదటగా చరిత్రపైనే దృష్టి పెడతారు. గతం నుంచి స్ఫూర్తిపొందని జాతి అంటూ ఉండదు. ఆ గతం తాలూకూ చిత్రం ఎలా ఉండాలి అన్న విషయాన్ని చాలా వరకూ సమకాలీన రాజకీయ అవసరాలే నిర్దేశిస్తాయి. చరిత్రలో కొందరిని నాయకులు గానూ, మరికొందరిని ప్రతినాయకులు గానూ వర్ణించటం రాజకీయ అవసరాల ప్రకారమే జరుగుతుంది. విలన్లుగా ముద్ర వేసిన వాళ్లను కొత్త ఆధారాలతో భిన్న కోణం నుంచి చూడటానికి ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించరు. ప్రజల మనస్సుల్లో విలన్లు, హీరోల జ్ఞాపకాలు శాశ్వతంగా ఉండటానికి శాయశక్తులా ప్రయత్నిస్తారు. శాస్త్రీయ దృక్పథంతో చరిత్రకారులెవరైనా ఆ పనికి పూనుకుంటే వాళ్లపైనే బురదచల్లుతారు. పెడార్థాలు అంటగడతారు.

ఇజ్రాయెల్ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల్లో పోటీకి అరబ్బులపై నిషేధం లేదు. కానీ అరబ్బులు పెద్ద ఎత్తున ఓటింగులో పాల్గొన్నప్పుడల్లా వాళ్లకు దురుద్దేశాలను ఆపాదించటం నెతన్యాహుకు పరిపాటి. 2015 ఎన్నికల్లో కూడా అరబ్బు ఓటర్లతో ఇజ్రాయెల్‌కు ప్రమాదం ముంచుకొస్తోందని విమర్శించారు. అరబ్బు పార్టీలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం జాతి ప్రయోజనాలకు విపత్తుగా వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ చేపట్టే ఏ సైనిక చర్యనైనా అరబ్బు పార్లమెంటేరియన్లు సమర్థించకపోతే వాళ్లను దేశ ప్రయోజనాలకు గండికొట్టే వారిగా ప్రచారం చేయటం లికుడ్ పార్టీకి సర్వసాధారణం. పాలస్తీనా అరబ్బులకు సంఘీభావం ప్రకటించినా, 1948కు పూర్వపు తమ గతాన్ని గుర్తుచేసుకున్నా, ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం పాలస్తీనా రాజ్యం ఏర్పాటే శాంతికి పరిష్కారమని మాట్లాడినా దేశద్రోహులైపోతారు. ఇజ్రాయెల్‌లోని అరబ్బులకు ఇప్పుడు సాధారణ పౌరుల్లాగా అన్నీ హక్కులు ఉన్నట్లు కనపడుతున్నా చాలా విషయాల్లో వాళ్లు వెనుకబడే ఉన్నారు. 1966 వరకూ ఇజ్రాయెల్‌లోని అరబ్బు ప్రజలు సైనిక పాలన కిందే మగ్గిపోయారు. ప్రయాణాలకు అనుమతులు తీసుకోవాల్సి వచ్చేది. నివాసప్రాంతాలపై ఆంక్షలు ఉండేవి. రాజకీయ కార్యకలాపాలపై నిఘా ఉండేది. ఉద్యోగాలు, విద్య వ్యవహారాలపై కఠిన నియంత్రణలు ఉండేవి. ఆ పాలనా కాలంలోనే అరబ్బుల నుంచీ వివిధ చట్టాల ద్వారా భూములను స్వాధీనం చేసుకున్నారు. సైనిక పాలన ముగిసిన తర్వాత కూడా చాలా విషయాల్లో పక్షపాతం చూపారు. అరబ్బులు ఎక్కువగా ఉన్నచోట పెట్టుబడులను తక్కువగా కేటాయించారు. అందుకే పాలస్తీనా సమస్య అంటే గాజాలోనూ, వెస్ట్‌బ్యాంకులోనూ ఉన్న ప్రజల ఇబ్బందులుగానే భావించకూడదు. ఇజ్రాయెల్‌లోని పాలస్తీనా ప్రజల సమానహక్కుల ఆకాంక్షను కూడా ముఖ్యమైందిగానే పరిగణించాలి.

యూదు ప్రజల కోసం ఒక రాజ్యం ఏర్పడటం అనేది ఒకనాడు అవసరంగా మారింది. అందులో సందేహం ఏమీ లేదు. యూదులు ఎక్కువగా ఉన్న దేశాల్లో అణచివేతలూ, ఊచకోతలూ ఒకప్పుడు సర్వసాధారణం అయ్యాయి. ఆ నేపథ్యంలో యూదులకు ఒకదేశం ఉండాలనే డిమాండు ఊపందుకుంది. దానికి బ్రిటన్ మద్దతు పలకటంతో ఇజ్రాయెల్ ఏర్పడటానికి పునాదులు పడ్డాయి. పాలస్తీనాలో అప్పటికే వందల సంవత్సరాల నుంచి జీవిస్తున్న అరబ్బుల హక్కులకు భంగం కలగకుండా ఆ దేశం ఏర్పడుతుందని బ్రిటన్ చేసిన వాగ్దానాలు గాలికికొట్టుకుపోయాయి. అరబ్బులతో సహజీవనం చేయాలన్న ఆలోచనలను యూదుల్లో అతివాదులు తొలి నుంచీ వ్యతిరేకించారు. అందుకే ఏదో ఒక కారణంతో పాలస్తీనా శరణార్థులను ఇజ్రాయెల్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. స్వస్థలాల నుంచీ తరిమివేసిన ప్రజలకు తిరిగివచ్చే హక్కులను తోసిపుచ్చారు. ఇది చాలదన్నట్లుగా 2018 జూలైలో ఇజ్రాయెల్ రాజ్య నిర్వచనాన్నే మార్చేస్తూ మౌలిక చట్టాన్ని తీసుకువచ్చారు. యూదు ప్రజలకే ఇజ్రాయెల్ రాజ్యమంటూ (ద నేషన్ స్టేట్ ఆఫ్ ద జూయిష్ పీపుల్) కొత్త నిర్వచనం ఇచ్చారు. 21.5శాతంగా ఉన్న అరబ్బుల పరిస్థితి ఏమిటి అన్నదాన్ని పట్టించుకోలేదు. యూదు ప్రజల రాజ్యమనటంలోనే ఇతర ప్రజలు ద్వితీయ పౌరులుగా మారిపోయారు. ఇజ్రాయెల్‌లో మౌలిక చట్టాన్ని రాజ్యాంగంగానే పరిగణిస్తారు. 1948 నుంచి పాలస్తీనా అరబ్బుల హక్కులను ఒక్కొక్కటిగా హరించటమో, పరిమితం చేయటమో మొదలైనా 2018 నాటి మౌలిక చట్టంతో పరిస్థితిని పూర్తిగా మార్చేశారు. దీన్ని ఎదుర్కోటానికే ఇప్పుడు అరబ్బుల్లో రాజకీయ క్రియాశీలత పెరిగింది. అందుకే ఎన్నికల్లో అరబ్బులు పెద్దఎత్తున పోలింగులో పాల్గొన్నారు. ఎన్నడూలేని సంఖ్యలో అరబ్బులు పార్లమెంటు స్థానాలను గెలుచుకున్నారు. దేశంలోపల అరబ్బుల, గాజా, వెస్ట్‌బ్యాంకులోని పాలస్తీనా ప్రజల న్యాయపరమైన హక్కులను విస్మరించి.. వాళ్లను శాశ్వతంగా ఇజ్రాయెల్‌కు పాదక్రాంతులుగా చేసుకోవాలన్న నెతన్యాహు కోరిక నెరవేరటం ఇప్పుడున్న ప్రపంచ పరిస్థితుల్లో అంతతేలిక కాదు. గాజా, వెస్ట్ బ్యాంకులను కూడా కలుపుకొని అఖండ ఇజ్రాయెల్‌ను ఏర్పాటుచేయటమే లక్ష్యంగా రాజకీయాలను నడుపుతూ,

ఎడిటర్ చైతన్య

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా

మొదటిపేజీ తరువాయి

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

గత అసెంబ్లీ సమావేశంలో మైనార్టీల అభ్యున్నతి గురించి సమీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం ప్రజాభవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మైనార్టీల విద్యాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిళ్ల ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనార్టీలకు విద్యా అవకాశాలను మరింత విస్తృతం చేసేందుకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం, ఆంక్షలు ఉండబోవని భరోసా ఇచ్చారు. నాంపల్లిలోని హజ్‌హౌస్ పక్కన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వివిధ రహదారుల విస్తరణ పనుల కోసం వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణం కోసం కేటాయించాలని ఆదేశించారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ భవనంలో మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్‌తో పాటు మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

?విద్యాసంస్థల భవన నిర్మాణాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ఇతర విద్యాసంస్థలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మొఘల్‌పురా, బండ్లగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రెండు స్టడీ సర్కిళ్లకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ రెండు ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్ల నిర్వహణకు అవసరమైన భవనాలను అందించేందుకు అక్బరుద్దీన్ ఒవైసీ సంసిద్ధత వ్యక్తం చేయగా, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారికంగా సమర్పించాలని కోరారు.

??మైనార్టీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం పరిధిని విస్తరిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ పథకం కింద ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే అర్హులైన విద్యార్థులు వెళ్లగలిగే దేశాల జాబితాలో ఈజిప్ట్, సౌదీ అరేబియాలను చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.

?మైనార్టీల సంక్షేమానికి సంబంధించిన షాదీ ముబారక్ పథకం, ఇస్లామిక్ కల్చరల్ సెంటర్‌కు ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు, రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనార్టీల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విడుదల తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. క్రైస్తవ మైనార్టీలకు సంబంధించిన సమస్యలను సైతం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అధికారులకు సూచించారు.

?మైనార్టీల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మౌలిక వసతుల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శాసనసభలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి. షఫీఉల్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దిల్లీలో వాయు కాలుష్యం.. అమల్లోకి మూడో దశ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

మళ్లీ కెమెరా ముందుకు సీఎం విజయ్..!

ఏక్యూఐ 301-400 మధ్య ఉంటే బాగా తక్కువగా ఉన్నట్లు లెక్క. అంతకుమించి నాణ్యత పడిపోయే అవకాశం ఉన్నప్పుడు గ్రాప్-3 ఆంక్షల్ని అమలు చేస్తారు. దీపావళి సందర్భంగా కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రాప్-3 ఆంక్షలు అమల్లోకి వస్తే.. అత్యవసరం కాని నిర్మాణ పనులపై నిషేధంతో పాటు, బీఎస్-3 లేదా అంతకంటే పాత ప్రమాణాల పెట్రోల్ కార్లు, బీఎస్-4 లేదా అంతకంటే పాత ప్రమాణాల డీజిల్ కార్ల రాకపోకలపై పరిమితులు విధిస్తారు. అంతేకాకుండా కంకర రోడ్లపై భవన నిర్మాణ సామగ్రిని తరలించకుండా నిషేధం విధిస్తారు. స్టోన్ క్రషర్స్, గనుల తవ్వకాలను నిలిపివేస్తారు.

పరిషత్ ఫలితాలు.. 28 జిల్లాల్లో 365 కౌంటింగ్ కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈనెల 5న జరిగిన పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ తీర్పును పొందుపరిచారు. రాష్ట్ర వ్యాప్తంగా 70.72 శాతం ఓటింగ్ నమోదు కావడం ఓటర్లలో చైతన్యానికి నిదర్శనంగా ఉంది. వరదలు, తీవ్ర వర్షాల వల్ల పోలింగ్ వాయిదా పడ్డ 5 మండలాల్లో ఇవాళ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇవి కాక మరో మూడు జిల్లాల్లో వివిధ కారణాల వల్ల మళ్లీ పోలింగ్ నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించింది. వాటికి కూడా పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. 28 జిల్లాల్లో మొత్తం 365 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 11 వేలకు పైగా కౌంటింగ్ సూపర్‌వైజర్లు విధులను నిర్వహించనున్నారు. వీరితోపాటు 28,500 మంది కౌంటింగ్ సిబ్బంది, సహాయకులు ఉంటారు.

దారుణం.. ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



భూపాలపల్లి రూరల్: ప్రియుడితో కలిసి భర్తను భార్య హతమార్చిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం తండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లబుద్దారం తండాకు చెందిన చందు (40), పావనిలకు 2014లో వివాహం జరిగింది. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పావనికి దరావత్ సంతోష్‌తో కొన్నాళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఈ క్రమంలో పలుమార్లు గొడవలు కూడా జరిగాయి. దీంతో భర్త తమకు అడ్డుగా ఉన్నాడని భావించి గురువారం రాత్రి ప్రియుడు సంతోష్‌ను ఇంటికి పిలిచి ఇద్దరూ కలిసి చందును హత్య చేశారు. అనంతరం సంచిలో మూటకట్టి సమీప గ్రామం దగ్గర రోడ్డు వద్ద పడేశారు. అటుగా వస్తున్న ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పావని, సంతోష్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభిమానంతో 350 కి.మీ. పాదయాత్ర.. కర్నూలు నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సాయన్న!

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవాలనే ఆకాంక్షతో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన సాయన్న ఏకంగా 350 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రిపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఆయన చేపట్టిన పాదయాత్ర అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అక్టోబర్ 29వ తేదీన కర్నూలు జిల్లా ఆదోని నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించిన సాయన్న.. తొమ్మిది రోజుల పాటు నిర్విరామంగా పాదయాత్ర సాగించి నేడు హైదరాబాద్‌కు చేరుకున్నారు. సుమారు 350 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన అధిగమించి జూబ్లీహిల్స్‌కు చేరుకున్న ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలవాలనే సంకల్పంతో ఇంతటి సుదీర్ఘ ప్రయాణం చేసిన సాయన్న తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. రాజకీయ నాయకులపై అభిమానాన్ని వ్యక్తం చేయడానికి ప్రజలు వివిధ మార్గాలను ఎంచుకుంటుండగా, సాయన్న మాత్రం వందల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి ప్రత్యేకంగా నిలిచారు. తన అభిమాన నాయకుడిని కలుసుకోవాలనే ఆశతో ఆదోని నుంచి హైదరాబాద్ వరకు సాగించిన ఈ పాదయాత్ర స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

ఎన్నికల కంటే.. ప్రజా సమస్యలే ముఖ్యమని భావించా: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అక్కడి నుంచి గుంటూరు జిల్లా కాకుమాను మండలం రేటూరు గ్రామానికి చేరుకుని దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. డ్రెయిన్లకు గండ్లు పడిన కారణంగా నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

అనంతరం సీఎం మాట్లాడుతూ.. "తుపాను కారణంగా గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టం తగ్గించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకున్నాం. పంటల బీమా కట్టాలని ప్రతి రైతును కోరుతున్నాం. మొన్నటి వరకు ఎల్‌నినోతో ఇబ్బందులు.. ఇప్పుడు తుపాన్లు దెబ్బతీశాయి. వరుసగా రెండు తుపాన్లు రావడం చరిత్రలో మొదటి సారి. అర్నబ్, మురసు వల్ల సంభవించిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేస్తున్నాం. తుపాన్ల ప్రభావితంపై కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాం.. ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సాయం అందేంత వరకూ పని చేస్తాం. నల్లమడ డ్రైన్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం. వైకాపా ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున విధ్వంసం జరిగింది. గత పాలనలో తుపాన్లు వస్తే రెడ్ కార్పెట్ వేయించుకుని పర్యటనలు చేసి...పరామర్శించారు. ఎన్నికల కంటే.. ప్రజా సమస్యలే ముఖ్యమని భావించి తుపాన్ల సమయంలో పనిచేశాం. కొందరు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. పరిషత్ ఎన్నికల ఫలితాలు వచ్చాక.. అన్ని విషయాలు మాట్లాడతాం. తీర ప్రాంతాలను తుపాన్లు దెబ్బతీస్తే... రాయలసీమ ప్రాంతాన్ని ఎల్‌నినో ఇబ్బంది పెట్టింది. రాయలసీమలో కూడా కరవును అధ్యయనం చేసేందుకు కేంద్ర బృందాలు పర్యటించాయి. తీర ప్రాంతంలో నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతుంటే... రాయలసీమ ప్రాంతం నీటి కొరతను ఎదుర్కొంటోంది. అందుకే నీటి భద్రతకు.. సమర్థ నీటి నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం" అని సీఎం వివరించారు.

తెలంగాణ ప్రజలకు దీపావళి కానుక.. మెట్రో-ఆర్టీసీ నెలవారీ పాస్ ధర భారీగా తగ్గింపు

మొదటిపేజీ తరువాయి

"ప్రస్తుతం రూ.400గా ఉన్న రోజువారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను రూ.275కు తగ్గించాం. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించాం. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను ఏకంగా రూ.4,000కు తగ్గించాం. ఇందులో రూ.3,000 మెట్రో ప్రయాణానికి, రూ.1,000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించాం. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్ఠంగా 50 రౌండ్ ట్రిప్పులకు అనుమతి ఉంటుంది.

ఈ ధరల తగ్గింపుతో నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుంది. రోజువారీ ఉమ్మడి పాస్ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుంది. ప్రభుత్వం ప్రకటించిన తగ్గింపు ధరలు నవంబర్ 8 నుంచి అమల్లోకి వస్తాయి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సంస్థలను ఆదేశించాం. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిస్తుంది" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైపెండ్ పెంపు - మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12 బీసీ స్టడీ సర్కిల్ లను నిర్వహిస్తున్నామని వీటి ద్వారా ప్రతి ఏటా ఔత్సాహిక యువతీయువకులకు మెరిట్ ప్రాతిపదికన పోటీ పరీక్షలకు సంబంధించిన

ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈ స్టడీ సర్కిల్ లలో కోచింగ్ తీసుకుంటున్న యువతీ యువకులకు ప్రభుత్వపరంగా అందజేసే స్టైపెండ్ ను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచామని, ఇది నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థికపరమైన వెసులుబాటు ని, పోటీ పరీక్షల సన్నద్ధత కు సంబంధించిన పూర్తి సహకారాన్ని అందిస్తుందని కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత తమ కలల్ని నిజం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. యూపీఎస్సీ సివిల్స్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ కు ఎంపికైన యువతీయువకుల నెలవారీ

స్టైపెండ్ ను ప్రస్తుతం ఉన్న 5 వేల నుంచి 7 వేలకు పెంచామని, బుక్ ఫండ్ పేరిట ప్రతియేటా ఒకసారి ఇస్తున్న మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచామని, ఇక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ వన్, టు, త్రీ, ఫోర్, బ్యాంకింగ్ సర్వీస్, రైల్వే రిక్రూట్‌మెంట్, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఉద్దేశించిన ఫౌండేషన్ కోర్సు లో కోచింగ్ తీసుకుంటున్న

నిరుద్యోగ యువతీ యువకులకు

ఇప్పటివరకూ ఇస్తున్న స్టైపెండ్ నెలకు 1000 రూపాయలను, 1500 రూపాయలకు ఈ నవంబర్ నెల నుంచి పెంచామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

అలాగే, యుపీఎస్స

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 07, 2026

పోలీసుల ఆరోగ్య భద్రతకు 'ఫిట్ కాప్'

డిజిపి సి.వి. ఆనంద్
- సిబ్బంది ఆరోగ్య పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ
- సమస్యల ఆధారంగా వైద్య సూచనలు
- 90 వేలకు పైగా పోలీసు సిబ్బందికి ప్రయోజనం: డిజిపి

హైదరాబాద్, నవంబరు 6: జన తెలంగాణ

నిరంతర విధులు, పని ఒత్తిడి కారణంగా పోలీసులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే అవకాశం చాలా తక్కువగా ఉంటు0ది. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించగలరని డిజిపి సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. పోలీసుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా 'ఫిట్ కాప్' (ఖీఙ్ఞ జశీజూ) రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుకు హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో రూపొందించినట్టుగా శుక్ర వారం డిజిపి కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు ఇతర పోలీసు అధికారులతో సమావేశంలో డిజిపి పేర్కొన్నారు. పోలీస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ సిస్టమ్‌గా రూపొందించిన ఈ విధానం ప్రత్యేక యాప్ ఆధారంగా రూపొందించారు.

ఈ కార్యక్రమాన్ని 30-45 అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ యాప్ లో ఎనిమిది ప్రధాన ఆరోగ్య అంశాలకు సంబంధించిన ప్రశ్నలతో పాటు వ్యక్తిగత ఆరోగ్య



సమాచారాన్ని నమోదు చేసే అవకాశం కల్పించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 90 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది తమ సెల్‌ఫోన్ నంబరు ఆధారంగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్, ఇతర ఆరోగ్య సమస్యలు, జీవనశైలి అలవాట్లు, శారీరక శ్రమ, ధూమపానం, మద్యపానం వంటి అంశాలపై సమాచారం సేకరిస్తారు. ఈ వివరాల ఆధారంగా సిబ్బందిని తక్కువ, మధ్యస్థ, అధిక ఆరోగ్య ముప్పు విభాగాలుగా గుర్తిస్తారు.

ఆరోగ్య ప్రమాద స్థాయిని బట్టి కాల్‌సెంటర్ ద్వారా సంబంధిత సిబ్బందికి ఫోన్ ద్వారా అప్రమత్తం చేస్తామని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఫౌండర్ సల్మాన్ వివరించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ఆసుపత్రుల ద్వారా చికిత్స, ఆరోగ్య సలహాలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకుంటారు. కిడ్నీ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల ముప్పును ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఈ విధానం ఉపయోగపడుతుందని డిజిపి వివరించారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం ...

పోలీసు సిబ్బందిలో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు వ్యాధులు ప్రమాదకారంగా మారకముందే నివారణ చర్యలు చేపట్టడం ఫిట్ కాప్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో సమర్థంగా అమలు చేయనున్నారు. ప్రతి పోలీసు ఉద్యోగి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఫిట్ కాప్ కీలకంగా నిలుస్తుందని డిజిపి సి. వి. ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ సజ్జనార్, ఎడిజి అకున్ సబర్వాల్, ఐజీపీ, పి డ ఎల్ గజరావు భూపాల్, భద్రత అండ్ ఆరోగ్య భద్రత సెక్రెటరీ ఉదయ్ కుమార్ రెడ్డి (రిటైర్డ్), టి స్పార్క్ ఎస్పీ రూపేష్, ఎస్పీ అవినాష్, ఇతర పోలీసు అధికారులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ సేవలకు నిర్ణీత గడువులు

సమస్యల పరిష్కారానికి మూడు అంచెల ఫిర్యాదుల వ్యవస్థ
సేవల్లో జాప్యం జరిగితే నిబంధనల ప్రకారం పరిహారం పొందే అవకాశం --
ఫిర్యాదు రసీదు సంఖ్యను భద్రపరుచుకోవాలి

హైదరాబాద్ నవంబర్ 6 జనతెలంగాణ

విద్యుత్ వినియోగదారులకు పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేందుకు తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ం+ఞాణజూ) కట్టుబడి ఉందని సంస్థ తెలిపింది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలు, మీటర్ల సమస్యలు, బిల్లింగ్ ఫిర్యాదులు, కొత్త కనెక్షన్లు తదితర సేవలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ం+ఱ=జ) నిర్దేశించిన సేవా ప్రమాణాల ప్రకారం గడువులు అమల్లో ఉన్నాయని పేర్కొంది.

ముఖ్యమైన విద్యుత్ సేవలకు నిర్ణీత గడువులు

సేవ
పట్టణ ప్రాంతాలు
గ్రామీణ ప్రాంతాలు
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (విద్యుత్ సరఫరా అంతరాయం)
4 గంటలు
8 గంటలు
ఓవర్‌హెడ్ లైన్/కేబుల్ బ్రేక్‌డౌన్
6 గంటలు
24 గంటలు
డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యం
24 గంటలు
48 గంటలు
బకాయిల చెల్లింపు అనంతరం విద్యుత్ పునఃసంధానం
4 గంటలు
12 గంటలు
ఇతర ముఖ్యమైన సేవా ప్రమాణాలు
షెడ్యూల్డ్ విద్యుత్ అంతరాయాలు: ముందస్తుగా 24 గంటల సమాచారం అందించాలి. ఒకేసారి అంతరాయం 12 గంటలకు మించకూడదు.
మీటర్ల మార్పిడి: సంస్థ లోపం కారణంగా కాలిపోయిన మీటర్‌ను ఏడు రోజుల్లో మార్చాలి.
బిల్లింగ్ ఫిర్యాదులు: అదనపు సమాచారం అవసరం లేని ఫిర్యాదులను 24 పనిగంటల్లో పరిష్కరించాలి.
కొత్త విద్యుత్ కనెక్షన్లు: ఇప్పటికే ఉన్న నెట్‌వర్క్ ద్వారా కనెక్షన్ ఇవ్వగలిగిన సందర్భాల్లో, అవసరమైన చెల్లింపుల అనంతరం 30 రోజుల్లోపు కనెక్షన్ విడుదల చేయాలి.
విద్యుత్ సమస్యల పరిష్కారానికి మూడు అంచెల ఫిర్యాదుల వ్యవస్థ
వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు మూడు అంచెల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అందుబాటులో ఉంది.
మొదటి స్థాయి -- ం+ఞాణజూ
విద్యుత్ సరఫరా, బిల్లింగ్, మీటర్లు, కొత్త కనెక్షన్లు తదితర సమస్యలపై వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబర్ 1912, అధికారిక వెబ్‌సైట్, ఆన్‌లైన్ పోర్టల్, వినియోగదారుల సేవా కేంద్రాలు లేదా స్థానిక విద్యుత్ కార్యాలయాల ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు నమోదు చేసిన అనంతరం వచ్చే రసీదు సంఖ్యను భద్రపరచుకోవాలి.
రెండో స్థాయి -- వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (జ+=ఖీ)
ం+ఞాణజూ స్థాయిలో ఫిర్యాదు పరిష్కారం కాకపోతే సంబంధిత జ+=ఖీను సంప్రదించవచ్చు.
జ+=ఖీ-×: గద్వాల, మహబూబ్‌నగర్, మెదక్, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వనపర్తి, యాదాద్రి భువనగిరి జిల్లాలు.
జ+=ఖీ-××: హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలు.
మూడో స్థాయి -- విద్యుత్ అంబుడ్స్‌మన్
జ+=ఖీ ఇచ్చిన నిర్ణయంపై అసంతృప్తి ఉన్నా లేదా నిర్ణీత గడువులో ఫిర్యాదుపై నిర్ణయం వెలువడకపోయినా, వర్తించే నిబంధనలు, కాలపరిమితులకు అనుగుణంగా విద్యుత్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించవచ్చు. ఇందుకు సంబంధించి ం+ఙ=జ రెగ్యులేషన్ నం. 06 ఆఫ్ 2026లో నిర్దేశించిన విధానాన్ని అనుసరించాలి.
సాధారణ విద్యుత్ బిల్లులు, సరఫరా అంతరాయాలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి నేరుగా అప్పీలేట్ ట్రిబ్యునల్ ఫర్ ఎలక్ట్రిసిటీ (ూూఞజూ)ను సంప్రదించాల్సిన అవసరం లేదని, అది ప్రధానంగా నియంత్రణ మండలి ఉత్తర్వులపై అప్పీళ్లను విచారించే సంస్థ అని ం+ఞాణజూ స్పష్టం చేసింది.
సేవల్లో జాప్యం జరిగితే పరిహారం పొందే అవకాశం
ం+ఙ=జ రెగ్యులేషన్ నం. 5 ఆఫ్ 2016 ప్రకారం, నిర్దేశించిన సేవా ప్రమాణాలను పాటించని సందర్భాల్లో సంబంధిత నిబంధనలు, అర్హతలకు లోబడి వినియోగదారులు పరిహారం కోరవచ్చు. అయితే పరిహారం ప్రతి ఫిర్యాదుకు స్వయంచాలకంగా వర్తించదు. వినియోగదారులు ఫిర్యాదు రసీదు సంఖ్య, సంబంధిత ఆధారాలతో నిర్దేశించిన విధానంలో క్లెయిమ్ చేసుకోవాలి.
విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు ఆందోళన చెందకుండా ముందుగా 1912కు ఫిర్యాదు నమోదు చేసుకుని, ఫిర్యాదు సంఖ్యను భద్రపరచుకోవాలని ం+ఞాణజూ సూచించింది. నిర్ణీత గడువులో సమస్య పరిష్కారం కాకపోతే మూడు అంచెల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను వినియోగించుకోవాలని కోరింది.
వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం, ఫిర్యాదులను పారదర్శకంగా పరిష్కరించడం ం+ఞాణజూ లక్ష్యమని సంస్థ పేర్కొంది.

రైతుల ఆదాయం పెంచి..

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక చర్యలు
-నవంబర్ 7 నుంచి 9 వరకు హకీంపేటలో మెగా రైతు మేళా
-150 ప్రదర్శన స్టాళ్లు.. 10 జిల్లాల నుంచి 50 వేల మంది రైతుల హాజరు
-లగచర్లలో ఎకో పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన
రైతులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా మెగా రైతు మేళా
మంత్రి తుమ్మల

హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు.

ఇందులో భాగంగానే ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేటలో మూడు రోజుల పాటు మెగా రైతు మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నవంబర్ 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈ మేళా ప్రారంభం కానుందని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రిగారు రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో ముఖాముఖి చర్చలు జరపడమే కాకుండా పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమవుతారని వివరించారు.

నవంబర్ 8న ముఖ్యమంత్రి హకీంపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారని, అనంతరం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారని మంత్రి తెలిపారు. నవంబర్ 9న పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు పాల్గొనే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.

రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను పరిచయం చేయడమే మెగా రైతు మేళా ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నామని తెలిపారు.

మెగా రైతు మేళాలో ఏర్పాటు చేస్తున్న 150 ప్రదర్శన స్టాళ్ల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, నూతన సాగు పద్ధతులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని మంత్రి తెలిపారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు, ప్రగతిశీల రైతుల అనుభవాలు, విజయగాథలు ఇతర రైతులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెరగాలి.. వ్యవసాయం లాభసాటిగా మారాలి.. రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సాగు ఖర్చులు తగ్గించి, రైతులు పండించిన పంటలకు మంచి ధర, విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన రైతు అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్ డిమాండ్‌ను గుర్తించి పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం వేరుశనగ, పెసళ్లు, పొద్దుతిరుగుడు, మినుములు, శనగ వంటి విత్తనాలను సబ్సిడీపై అందచేస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు వ్యవసాయ రంగానికి సవాళ్లు విసురుతున్నాయని, వర్షపాతం, నీటి లభ్యతలో వచ్చే మార్పులను దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలని మంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం, సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని, ఈ విషయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. లగచర్ల పారిశ్రామిక కారిడార్‌లో ఎకో పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ఆయిల్‌పామ్ రైతుల అభివృద్ధికి, రాష్ట్రంలో ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తరణకు దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించే పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటైతే రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని వివరించారు.

తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లి రైతులకు అధిక ఆదాయం అందించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, వ్యవసాయం బలోపేతమైతేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలోని రైతులందరూ నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు హకీంపేటలో నిర్వహించే మెగా రైతు మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని తెలుసుకుని, వాటిని తమ సాగులో ఆచరణలో పెట్టాలని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

నిశ్చితార్థ వేడుకకు హాజరైన తెలంగాణ శాసనసభాపతి సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



హైదరాబాద్, నవంబర్ 06 జన తెలంగాణ

వైరా శాసన సభ్యులు మలోత్ రాందాస్ నాయక్ గారి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు తెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు.
హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ లో ఉన్న జూబ్లీ కన్వెన్షన్ సెంటర్ లో శుక్రవారం రోజు జరిగిన నిశ్చితార్థ వేడుకలో స్పీకర్ గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నూతన జంట డాక్టర్ గాయత్రి, రామ్ నాయక్ లను ఆశీర్వదించారు.
నూతన జంట సుఖ సంతోషాలతో, ఆనందంగా, అన్యోన్యంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు.
వారి రానున్న వైవాహిక జీవితం సంతోషంతో, సుభిక్షంతో నిండి ఉండాలని, వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.
అనంతరం వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్, లలిత గారి దంపతులను కలిసి శు భాకాంక్షలు తెలిపారు.
నిశ్చితార్థ వేడుకకు హాజరైన ప్రముఖులు, బంధుమిత్రులతో కలిసి కొంతసేపు ముచ్చటించారు.
ఈ వేడుకలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కొల్లూరు శ్రీ మూకాంబికా దేవిని దర్శించుకున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొల్లూరు శ్రీ మూకాంబికా దేవిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, శ్రీ ఎన్.వి. సుభాష్ కూడా అమ్మవారి దర్శనంలో పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. జగన్మాత మూకాంబికా దేవి కృపాకటాక్షాలతో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే దీపావళి వెలుగులు ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షిస్తూ, యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆయన ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి పూజలు



హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని ఏ-బ్లాక్‌లో శుక్రవారం ఫైనాన్స్ విభాగం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్, డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని, సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (కమర్షియల్) సీహెచ్. చక్రపాణి డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ) వి. శివాజీ గారి తో పాటు కార్పొరేట్ కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 07, 2026

కేసీఆర్ పై కక్ష సాధింపుతో కాలేశ్వరం మరమ్మత్తులు చేయలేదు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ



కేసీఆర్ పై కక్ష సాధింపుతో కాలేశ్వరం మరమ్మత్తులు చేయలేదనీ అన్నారు
కాంగ్రెస్ కాలగర్భంలో కలుస్తుందని ఇప్పుడు రిపేర్ చేస్తాము అని సీఎం అంటున్నారు
రాష్ట్రంలో కరువు వచ్చింది కాబట్టి కాళేశ్వరం గుర్తుకు వచ్చిందనీ
తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ఏ నిర్ణయం రాకుండా సంబురాలు చేసుకున్నారు
డైవర్ట్ రాజకీయాలు చేస్తూ కాలం గడిపారు అని మండిపడ్డారు
మేడిగడ్డ మరమ్మత్తులు చేయడానికి మూడు నెలలు పట్టదులిఅని
మూడేళ్లు కాలయాపన చేసి ఇప్పుడు రిపేర్లు అంటున్నారు
అన్నారం,సుందిళ్ళ బ్యారేజ్ లు మంచిగానే ఉన్నాయని సెంట్రల్ వాటర్ రిసోర్స్ సంస్థ చెప్పింది
ఎన్.డి.ఎస్.ఏ పేరుతో తెలంగాణ రైతాంగాన్ని ఎండబెట్టారనీ పేర్కొన్నారు
కేసీఆర్ ను బదనాం చేసేందుకు 750 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయి
హైదరాబాద్ నగరానికి త్రాగు నీటి కష్టాలు వచ్చాయనీ అన్నారు
ఇప్పటికే 2 లక్షల 30 వేల ట్యాంకర్లు హైదరాబాద్ లో వాడారాని
కేసీఆర్ ను బదనాం చేయాలని రేవంత్ రెడ్డి బొక్క బోర్లా పడ్డారు
రెండవ పంట వేయవద్దన్న రేవంత్ రెడ్డికి రెండవ సారి ఓటు వేయవద్దు
సుంకిషాల రిటైనింగ్ వాల్ ఇప్పటి వరకు రిపేర్ చేయించలేదనీ
ఎస్.ఎల్.బి.సి ప్రమాదంలో 8 మంది చనిపోయారు
సీఎం పీఠంపై కూర్చుంటే విశాల దృక్పథం ఉండాలి అని తెలిపారు
రాజశేఖర్ రెడ్డి లాంటి మహనీయుడు ఆరోగ్య శ్రీ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారు
కానీ రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్ పై దుష్ప్రచారం చేస్తున్నారు
కేసీఆర్ ఆనవాళ్లు తుడపడం రేవంత్ రెడ్డితో సాధ్యం కాదనీ విమర్శించారు
కాలేశ్వరం. ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నాం
అసెంబ్లీలో మాకు మైక్ కట్ చేయకుండా సమయం ఇవ్వాలనీ
ఏదో ఒక రకంగా మమ్మల్ని అసెంబ్లీకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది
మాకు నిరసన తెలిపే హక్కు ఉంటుంది
రేవంత్ రెడ్డి ఎన్ని టార్గెట్స్ పెట్టుకున్నా బుల్లెట్స్ రీచ్ కావడం లేదనీ ఆరోపించారు
ఏపీకి నీళ్లు పోలేదని సీఎం అబద్దాలు మాట్లాడుతున్నారు
దేశంలో బీజేపీ పెద్ద ఐరెన్ లెగ్‌లిఅని
2014లో బీజేపీ అతి కష్టం మీద అధికారంలోకి వచ్చింది అని
బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర ధరలు పెరిగాయి
బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం సైలెంట్ గా ఉంటుందనీ తెలిపారు
మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ
నాగార్జున సాగర్ ఎక్కడ ఉంది.కుప్పం ఎక్కడ ఉంది
72 టీఎంసిల నీళ్లు చంద్రబాబు తీసుకువెళ్లారులిఅని
రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు
నల్గొండ జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది
ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీళ్ల వినియోగంలో విఫలం అయ్యారనీ మండిపడ్డారు
ఢిల్లీకి మూటలు మోస్తూ రివేంజ్ పాలిటిక్స్ చేస్తున్నారు. అని ఆరోపించారు
సిరిసిల్ల,సిద్దిపేట టార్గెట్ పెట్టుకున్నా మమ్మల్ని ఏం పీకలేరు అని
కొడంగల్ లో మంచినీళ్లు లేవు అని
ఏపీలో రెడ్ బుక్...తెలంగాణలో రేవంత్ రెడ్డి బుక్ నడుస్తోంది
రాష్ట్రంలో ఏ ఎన్నికలు పెట్టినా బిఆర్ఎస్ గెలవడం పక్కా అని పేర్కొన్నారు
కత్తెర జేబులో పెట్టుకుని రిబ్బన్లు కట్ చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు అయిందిలిఅని తెలిపారు
కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావును తిట్టడమే రేవంత్ రెడ్డి అజెండా అని
ఇందిరమ్మ ఇళ్ళ బిల్లులు రావడం లేదు
దీపావళికి ఇందిరమ్మ ఇళ్ళ సంబరాలు దేని కోసంఅని అన్నారు

1,135 మంది జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ అమలు

ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుండి క్రమబద్ధీకరణ అమలు

హైదరాబాద్ నవంబర్ 06, జన తెలంగాణ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణిలో బదిలీ వర్కర్ లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న దాదాపు 1,135 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ చేయడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాలకు పైగా వేచి చూస్తున్న కార్మికులకు ఇది గొప్ప శుభవార్త.

2025 డిసెంబర్ 31వ తేదీ నాటికన్నా ముందు ఉద్యోగంలో చేరి బదిలీ వర్కర్ లేదా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పని చేస్తున్న కార్మికులకు ఇది వర్తిస్తుంది. 2025 డిసెంబర్ 31 వ తేదీ మరియు అంతకుముందు ఏ క్యాలెండర్ సంవత్సరంలోనైనా సరే భూగర్భ విభాగంలో పనిచేసిన వారైతే 190 పని దినాలు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా బయట విభాగాల్లో పనిచేసిన వారైతే 240 పని దినాలు పూర్తి చేసి ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుంది.

సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశంపై జనరల్ మేనేజర్ (పర్సనల్) ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ పర్సనల్ మేనేజ్మెంట్ విభాగం సర్కులర్ ను విడుదల చేసింది. ఆయా ఏరియాలలో పనిచేస్తున్న అర్హుల జాబితాలను ఈ నెల 23వ తేదీ లోగా సమర్పించాలని ఏరియా జీఎంలను యాజమాన్యం కోరింది. అర్హుల జాబితాలోని ఉద్యోగులను 2026 సెప్టెంబర్ 1వ తేదీ నుండి క్రమబద్ధీకరిస్తారు.

గతంలో బదిలీ వర్కర్ లేదా బదిలీ ఫిల్లర్ నుండి జనరల్ మజ్దూర్గా క్రమబద్ధీకరణ జరపడానికి కొంత నిరీక్షించాల్సి వస్తుండేది, అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ క్రమబద్ధీకరణ విధానాన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిపై కార్మిక వర్గం తమహర్షం ప్రకటిస్తోంది.

గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో పని చేస్తే మంచి ఫలితాలు

ఎటువంటి గైర్హాజరు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించిన బదిలీ వర్కర్ లు లేదాజనరల్ అసిస్టెంట్ ట్రైనీలను జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ పొందుతారని, ఇదేవిధంగా ఇతరులు కూడా ప్రతి దినం విధులకు హాజరైతే మంచి ఉత్పాదకత పెరగడంతోపాటు కంపెనీ సంక్షేమ ఫలాలు మరిన్ని అందుకోవడానికి అవకాశం ఉంటుందని యాజమాన్యం తెలియజేసింది.

ఇప్పటివరకు జనరల్ అసిస్టెంట్ లుగా క్రమబద్ధీకరణ పొందిన అనేకమంది ఉద్యోగులు ఆ తర్వాత జరిగిన అంతర్గత పదోన్నతులు మరియు నియామకాల ప్రక్రియలో తమ ఉద్యోగ అర్హతలకు అవకాశం ఉన్న ఉద్యోగాలను, పదోన్నతులను పొందారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని యాజమాన్యం పేర్కొంది. గైర్హాజరు లేకుండా పని చేస్తే క్రమబద్ధీకరణ పదోన్నతులు లభిస్తాయని, విధులకు గైర్హాజరయితే ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనికనుక సింగరేణి అందించే మంచి అవకాశాలను అందుకోవాలని, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క క్రమబద్ధీకరణ పొందనున్న కార్మికులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తోందని, సింగరేణి అభివృద్ధికి మరియు విస్తరణకు ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేస్తూ సహకరించాలని కోరారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోంది

కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమళ్ల రాకేష్కుమార్

హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ



అధికారాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందనీ మండిపడ్డారు
దూదిమెట్ల బాలరాజు యాదవ్ ను అక్రమ అరెస్టు చేశారు
రాజకీయాల్లోకి కుటుంబాన్ని లాగుతున్నారు అని
బాలరాజు యాదవ్ పై పెట్టిన కేసును చట్ట పరంగా ఎదుర్కొంటాము
లిబల్మూరి వెంకట్ బూతు వెంకట్ గా మారారు అని
ఇప్పుడు ఎమ్మెల్సీ అయ్యి బూతులు మాట్లాడుతున్నారన్నారు
ఎస్.ఎ.ఎస్ కంపెనీకి ఏజెంట్ గా బల్మూరి వెంకట్ మాట్లాడారు
బీజేపీతో ములాఖత్ అయ్యి హుజురాబాద్ లో 3,000 ఓట్లు వెంకట్ కు వచ్చాయి అని
బల్మూరి వెంకట్ పై గాడిదను ఎత్తుకపోయిన కేసు ఉందనీ గుర్తు చేశారు
కాంగ్రెస్,బీజేపీలో నత్తి లీడర్,సుత్తి లీడర్ ఉన్నారు
తుమ్మిడి హెట్టిపై ల్యాండ్ సర్వే ఎప్పుడో అయిపోయిందనీ
మంత్రి,ఎమ్మెల్యే తాగి ఢిల్లీలో కొట్టుకున్నారు
శ్రీధర్ బాబుపై కాంగ్రెస్ ఎంపీ ఢిల్లీకి లేఖ రాశారు అని తెలిపారు
.బీ ఆర్ ఎస్ నేత గౌతమ్ ప్రసాద్. మాట్లాడుతూ
బల్మూరి వెంకట్ ఒక్క ఆధారం లేకుండా మాట్లాడుతున్నారనీ
కోర్టు ఆదేశాలు అంటే బల్మూరి వెంకట్ కు లెక్క లేదా...?
ప్రభుత్వ భూమిని కొట్టివేసిన వ్యక్తికి బల్మూరి వెంకట్ వత్తాసు పలుకుతున్నారనీ మండిపడ్డారు
బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక కంపెనీకి పర్మిషన్లు ఇస్తే తప్పు ఏంటి...?కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం ముఠాగా మారి తెలంగాణను దోచుకుంటున్నారు అని అన్నారునిరుద్యోగుల పేరుతో వెంకట్ ఎమ్మెల్సీ అయ్యారు
బల్మూరి వెంకట్ పై స్వంత పెదనాన్న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అని గుర్తు చేశారు
సీపీఎం పార్టీకి చెందిన వృద్ధాశ్రమాన్ని బల్మూరి వెంకట్ అనుచరులు ఆక్రమించారనీ
దూదిమెట్ల బాలరాజు వ్యక్తిగతంగా ఎవరిని ఉద్దేశించి మాట్లాడలేదనీ నీచ రాజకీయాలతో దూదిమెట్ల బాలరాజు యాదవ్ పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారుదూదిమెట్ల బాలరాజు యాదవ్ ను వెంటనే విడుదల చేయాలిఅని డిమాండ్ చేశారు

బియ్యం అక్రమ నిల్వలు, తూకాల్లో మోసాలపై రాష్ట్రవ్యాప్త దాడులు

హైదరాబాదు నవంబర్ 6 జన తెలంగాణ

కృత్రిమ కొరత, ధరల పెంపునకు వ్యతిరేకంగా తెలంగాణ పౌరసరఫరాల శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ప్రజలకు తక్కువ ధరకు బియ్యం అందించేందుకు ధరలపై పరిమితులు విధించడంతో పాటు, వ్యాపారుల దోపిడీపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ఎక్స్-అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఖూ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్ ఫోర్స్ (జుఖీ), ూవస్త్రుశ్రీ వీవ్‌తీశీశ్రీశీస్త్రఎ అధికారులు అక్టోబర్ 29 నుంచి నవంబర్ 5, 2026 వరకు వారం రోజుల పాటు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. అక్రమ వ్యాపారాలు, ధరల దోపిడీ నుంచి ప్రజలను కాపాడేందుకే ఈ దాడులు చేపట్టారు.

మార్కెట్లో ధరల పెరుగుదల నుంచి వినియోగదారులను రక్షించడానికి, ప్రజలు ఎక్కువగా వాడే బియ్యం రకాలపై గరిష్ట రిటైల్ ధరలను (వీఛా) అధికారులు అమలు చేశారు. ధ్రీూ/ఖచీవీ రకం బియ్యం ధరను కిలోకు ?66 గా నిర్ణయించారు. =చీ=/తెలంగాణ సోనా బియ్యం కిలో ?74 , అలాగే ఎమీ/జీూ= రకం బియ్యం కిలో ?79కి మించకూడదని స్పష్టం చేశారు. మార్కెట్లో పారదర్శకత కోసం, మిల్లర్లు, వ్యాపారులు ప్రతి 26 కిలోల బియ్యం బస్తాపై ఈ నిర్ణయించిన ధరలను (వీఛా) తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశించారు.

వినియోగదారులను మోసం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేస్తూ, టాస్క్ ఫోర్స్ బృందాలు రైస్ మిల్లులు, హోల్ సేల్ డీలర్లు, రిటైల్ షాపుల్లో మొత్తం 1,141 ఆకస్మిక తనిఖీలు చేశారు. నిబంధనలు పాటించని వారిపై ఈ తనిఖీల ద్వారా 55 కేసులు, 35 క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మరోవైపు, తూనికలు-కొలతల శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 1,545 తనిఖీలు నిర్వహించి, ప్రజలను మోసం చేయాలని చూసిన వారిపై 280 కేసులు నమోదు చేశారు.

సామన్య ప్రజలను మోసం చేసేందుకు వ్యాపారులు చేస్తున్న అనేక అక్రమాలను ఈ తనిఖీల్లో అధికారులు గుర్తించారు. బస్తాలో 25 కిలోల బియ్యం మాత్రమే ఉంచి, పైన 26 కిలోల లేబుల్ అతికించి తూకాల్లో మోసం చేస్తున్న వ్యాపారులను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. అంతేకాకుండా, అసలు ధరలు కనిపించకుండా వాటిపై ఎక్కువ ధరల స్టిక్కర్లు అంటించడం, రేషన్ (ూణూ) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, +ూ లేదా ఖీూూ× లైసెన్సులు లేకుండా వ్యాపారం చేయడం వంటి ఉల్లంఘనలను అధికారులు గుర్తించారు.

రేషన్ బియ్యాన్ని పదే పదే అక్రమంగా నిల్వ చేసే వారిపై, అలాగే మార్కెట్ ధరలను పెంచే వారిపై ూణ ూజు ప్రయోగించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పదే పదే ఇలాంటి తప్పులు చేసే ఈ నేరస్థులు నిత్యావసర సరుకుల చట్టం, దీచీూ కింద కఠిన విచారణ, జైలు శిక్షను ఎదుర్కోనున్నారు.

ఈ వారం రోజుల దాడులు కేవలం తాత్కాలికం మాత్రమే కాదు, ఎప్పుడూ కొనసాగే ప్రక్రియ అని అధికారులు తెలిపారు. మార్కెట్లలో అక్రమాలకు పాల్పడే వారికి తగిన శిక్ష పడేలా చూస్తూ, సాధారణ వినియోగదారులను రక్షించడానికి పౌరసరఫరాల శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం తన నిఘాను కొనసాగిస్తుంది.

వికసిత భారత్ యువజన పార్లిమెంట్ 2027 స్టేట్ లెవల్ లో తృతీయ స్థానం సాధించిన గాయత్రి విద్యారిని



పెద్దపల్లి నవంబర్ జన తెలంగాణ

వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ -- 2027

ఈరోజు గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ -- 2027 కార్యక్రమంలో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ డ పీజీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం యొక్క ప్రధాన అంశం "ఒకే దేశం -- ఒకే ఎన్నికలు (ూఅవ చీఘ్అశీఅ, ూఅవ జుశ్రీవష్అశీఅ)".

ఈ సందర్భంగా మన కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని, భారతదేశంలో ఒకే దేశం -- ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేయడం వల్ల కలిగే ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు ఎదురయ్యే సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. గాయత్రి విద్యార్థిని హరిప్రియ స్టేట్ లెవల్లో తృతీయ స్థానం సాధించడం జరిగింది. హరిప్రియను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ గారు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ హరిప్రియకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

మహిళా సైక్లింగ్ క్రీడాకారిణులకు అరుదైన అవకాశం

హైదరాబాద్‌లో నవంబర్ 16, 17 తేదీల్లోూూవీ×ూూ ఖేలో ఇండియా

కరీంనగర్ నవంబర్ 6 జన తెలంగాణ

మహిళల సైక్లింగ్ జోనల్ లీగ్

మహిళల్లో సైక్లింగ్ క్రీడను ప్రోత్సహించడంతో పాటు యువతుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (జఖీ×), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×), ఖేలో ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ సహకారంతో లిూూవీ×ూూ ఖేలో ఇండియా మహిళల సైక్లింగ్ జోనల్ లీగ్ (ట్రాక్) నిర్వహించనున్నారని .డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు, కరీంనగర్ జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ చైర్మన్, డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి కరీంనగర్ జిల్లా సైకిల్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కరీంనగర్లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వారు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశంలో పాల్గొని తెలిపారు.

ఈ ప్రతిష్ఠాత్మక పోటీలు 2026 నవంబర్ 16, 17 తేదీలలో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని ూూ+ం సైక్లింగ్ వెలోడ్రోమ్‌లో జరగనున్నాయి అని .

ఈ పోటీలలో ఉమెన్ ఎలైట్, జూనియర్ బాలికలు, సబ్ జూనియర్ బాలికలు అనే మూడు విభాగాల్లో క్రీడాకారిణులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.

మహిళలు సైక్లింగ్ క్రీడలో మరింతగా రాణించేందుకు, జాతీయ స్థాయి పోటీలకు ప్రతిభావంతులైన క్రీడాకారిణులను గుర్తించేందుకు ఈ పోటీలు చక్కటి వేదికగా నిలవనున్నాయి. అంతేకాకుండా యువతుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వం, క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించనుంది.

తెలంగాణలోని అన్ని జిల్లాల సైక్లింగ్ అసోసియేషన్లు తమ పరిధిలోని అర్హత కలిగిన క్రీడాకారిణులకు ఈ పోటీల గురించి విస్తృత ప్రచారం కల్పించి, వారి భాగస్వామ్యానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు కోరారు.

ఈ పోటీలను విజయవంతం చేయడంతో పాటు జాతీయ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే పటిష్ఠమైన జట్టును ఎంపిక చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు అసోసియేషన్ కార్యదర్శి సురభి వేణుగోపాల్ - 9032762247 గారిని సంప్రదించగలరని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వి.జగదీశ్వర చారి మరియు తదితరులు పాల్గొన్నారు

నార్సింగి సర్కిల్‌లో "నో బిన్ -- నో ట్రేడ్" తనిఖీలు

30 షాపులకు రూ.3,000 జరిమానా విధింపు



సైబరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

నార్సింగి సర్కిల్ -- 45, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గండిపేట గ్రామం, 126వ వార్డులో ఈరోజు "నో బిన్ -- నో ట్రేడ్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ తనిఖీలలో భాగంగా మొత్తం 30 వ్యాపార సంస్థలను తనిఖీ చేయగా, నిబంధనలు పాటించని 30 షాపులకు ఒక్కొక్క షాపుకు రూ.100 చొప్పున మొత్తం రూ.3,000 జరిమానా విధించడం జరిగింది.

ఈ సందర్భంగా వ్యాపారస్తులు తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, పారిశుధ్య నిబంధనలను పాటిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

పరిశుభ్రమైన నార్సింగి సర్కిల్ సాధనలో భాగంగా "నో బిన్ -- నో ట్రేడ్" కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 07, 2026

రాష్ట్ర ఆదాయ వనరుల బలోపేతానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

రాష్ట్ర ఆదాయ సమీకరణ వేగవంతంపై ప్రత్యేక దృష్టి
నిర్ణీత గడువుల్లో ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను సాధించాలి
ల్యాండ్ పూలింగ్, పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ ఆస్తుల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి
దరఖాస్తుల సత్వర పరిష్కారానికి వారాలవారీగా లక్ష్యాలు
పారదర్శక విధానాలు, వనరుల సమర్థ వినియోగంతో భవిష్యత్ ఆదాయాన్ని పెంచాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

రాష్ట్ర ఆర్థిక వనరులను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను నిర్ణీత గడువుల్లో సాధించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భూములు, పారిశ్రామిక లేఅవుట్లు, ల్యాండ్ పూలింగ్, భూముల వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఈ ప్రక్రియలో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణపై సమీక్ష నిర్వహించారు.

రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు స్పష్టమైన లక్ష్యాలు, శాఖల మధ్య సమన్వయం, సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అత్యంత అవసరమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతి శాఖ వారాలవారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు.

పారిశ్రామిక లేఅవుట్లు, పాత పారిశ్రామికవాడల్లో భూముల వినియోగం, క్రమబద్ధీకరణ ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇప్పటికే సమకూరిన ఆదాయం, వివిధ దశల్లో ఉన్న ప్రతిపాదనల వివరాలను అధికారులు ఆయనకు వివరించారు.

ఈ కార్యక్రమాల ద్వారా నిర్దేశిత ఆదాయ లక్ష్యాన్ని సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. పారిశ్రామిక భూములకు సంబంధించిన ప్రక్రియలను వేగవంతం చేసి, అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా నిర్దేశిత ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆదేశించారు.

అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో యూనిట్లవారీగా భూముల క్రమబద్ధీకరణ, అనుమతుల ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.



బీ-కేటగిరీ, సూక్ష్మ పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించాలని, పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించడంతో పాటు ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన దరఖాస్తులను నిర్ణీత గడువుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

దరఖాస్తుల పరిష్కారానికి వారాలవారీగా లక్ష్యాలను నిర్ణయించి, సంబంధిత అధికారులకు స్పష్టమైన బాధ్యతలను అప్పగించాలని సూచించారు. రోజువారీ పురోగతిని పర్యవేక్షించడం ద్వారా పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన, సులభతరమైన సేవలు అందేలా చూడాలన్నారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరిస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రభుత్వ ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ పరిసరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, ముఖ్యంగా మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్, భవిష్యత్ అవసరాలకు భూముల లభ్యత, భూ వనరుల సమీకరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

భవిష్యత్తులో ప్రభుత్వ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన భూములను ముందుగానే గుర్తించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియలో పాల్గొనే అన్ని వర్గాలకు స్పష్టతతో పాటు ప్రయోజనం కలిగేలా ప్రణాళికాబద్ధమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలన్నారు.

ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి సమకూరే భూ వనరులను అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని, అదనపు ఆదాయం సమకూర్చే మార్గాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ భూముల వినియోగంలో ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధి అవసరాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

రోడ్లు, పార్కులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి అత్యవసర మౌలిక సదుపాయాల అభివృద్ధికి, వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూముల కేటాయింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వ వాటాగా లభించే భూములను నిర్దిష్ట ప్రజా అవసరాలకు వినియోగించేందుకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని ఆదేశించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన అంశాలను చట్టపరమైన నిబంధనలు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలించి, తగిన ప్రతిపాదనలను మంత్రివర్గ పరిశీలనకు సమర్పించాలని సూచించారు.

హెచ్ఎండీఏ, టీజీఐఐసీ పరిధిలోని భూముల అభివృద్ధి, వేలం ద్వారా ఆదాయ సమీకరణకు ఉన్న అవకాశాలను కూడా ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు.

వేలానికి అనువైన లేఅవుట్లను గుర్తించాలని, ప్రధాన రహదారులకు మెరుగైన అనుసంధానం, అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూముల వేలం ప్రక్రియను దశలవారీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

భూముల వివరాలు, లేఅవుట్ల ప్రస్తుత స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, ముందస్తు ఏర్పాట్ల పురోగతి తదితర అంశాలతో కూడిన స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను వచ్చే వారంలోగా సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వ భూములు, లేఅవుట్ల అభివృద్ధి, వేలం సంబంధిత కార్యకలాపాలను సమర్థంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డిజిటల్ డ్యాష్‌బోర్డ్ రూపొందించాలని సూచించారు.

భూముల వివరాలు, లేఅవుట్ల స్థితి, వేలానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు, వివిధ కార్యక్రమాల పురోగతి వంటి సమగ్ర సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

ఈ డ్యాష్‌బోర్డ్ ద్వారా శాఖల మధ్య సమన్వయం మెరుగుపడటంతో పాటు నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు అవకాశం ఉంటుందని, భూముల వేలం ప్రక్రియలో పారదర్శకత మరింత పెరుగుతుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల విలువను పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించడం, ఆదాయ సమీకరణకు కొత్త మార్గాలను గుర్తించడం ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

రాష్ట్ర వనరులను సమర్థంగా సమీకరించడం ద్వారా తెలంగాణ ఆర్థిక వృద్ధి, సమగ్ర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

?

ఫాక్స్ సాగర్ డైవర్షన్ నాలా కబ్జాకు యత్నం

--మట్టిపోసిన వాహనాలను సీజ్ చేసిన హైడ్రా
--వాహనాలతో పాటు యజమానులను పోలీసులకు అప్పగించిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 06: జన తెలంగాణ



ఫాక్స్ సాగర్ చెరువు పరిధిలోని డైవర్షన్ నాలా కబ్జా ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. మట్టి, నిర్మాణ వ్యర్థాలతో పూడ్చేసిన ప్రయత్నాలకు శుక్రవారం చెక్ పెట్టింది. సుభాష్ నగర్‌లోని ఫాక్స్ సాగర్ తూము వద్ద శుక్రవారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు జేసీబీ, టిప్పర్, ట్రాక్టర్ వాహనాలతో నాలా ప్రాంతంలో మట్టి, నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. వెంటనే స్పందించిన హైడ్రా బృందం అక్రమ డంపింగ్‌ను అడ్డుకుని, ఈ కార్యకలాపాలకు ఉపయోగించిన జేసీబీ, టిప్పర్ (యూ12ఖడీ6476), ట్రాక్టర్ (యూ19ూూ1588)లను పట్టుకుంది. స్వాధీనం చేసుకున్న వాహనాలతో సహా వాటి యజమానులను పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. డైవర్షన్ కాలువలో వేసిన మట్టిని వెనువెంటనే తొలగించే పనులు కూడా హైడ్రా చేపట్టింది. మరో వైపు చెరువు పునరుద్ధరణలో భాగంగా చేరు ఖీూ పరిధిలో వేసిన కట్టతో పాటు మరో వైపు ఫామ్ హౌజ్ కి వెళ్లేలా వేసిన సిమెంట్ రోడ్ ను కూడా హైడ్రా తొలగించింది.

నార్సింగి సర్కిల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



సైబరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

నార్సింగి సర్కిల్ పరిధిలో
రూ. 6 కోట్ల 48 లక్షల 60 వేల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు శంకుస్థాపన / ప్రారంభోత్సవాలు చేశారు.

1 నార్సింగి వార్డు 124 లోని వ్యవసాయ మార్కెట్ వద్ద పశువుల షెడ్ నిర్మాణం 28.5
2 ఖానాపూర్, గండిపేట్ వార్డు 126 లో గ్రంథాలయ భవన నిర్మాణం 20.0
3 నార్సింగి వార్డు 124 లో హెచ్.నెం. 3-7/401 నుండి శ్రీ చైతన్య కళాశాల, బేహిల్స్ రోడ్, జెరూసలేం చర్చి నుండి కాసా శాక్సిమా ఽ సిరి గోల్డెన్ స్క్వేర్ అపార్ట్ మెంట్ నుండి సాదిక్ రెసిడెన్సీ, ఆదర్శ్ బ్యాంక్-ూవీ ఎదురుగా డెడ్ ఎండ్ వరకు, నార్సింగి హైట్స్ ఽ సాయిబాబా స్పెషాలిటీ రోడ్ నుండి సంవిత రెసిడెన్సీ, రాక్ గార్డెన్ నుండి శ్రీ చైతన్య స్కూల్ వరకు సీసీ రోడ్ వేయడం 158.3
4 నార్సింగి వార్డు 124 లో నార్సింగి హైట్స్ లోని నవీఔూదీ వాటర్ ట్యాంక్ పక్కన పార్క్ మరియు డాగ్ పార్క్ కోసం ప్రహరీ గోడ నిర్మాణం 83.0
5 ్ూ= విగ్రహం నుండి నిర్మల హాస్పిటల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి 60 ఫీట్ రోడ్, -ూ=వీ కాఫీ ప్యాలెస్ నుండి వరలక్ష్మి టిఫిన్ సెంటర్ వరకు =జజ సెంట్రల్ మీడియన్ అభివృద్ధి 94.0
6 వార్డు నెం. 125, గండిపేట్ లో అల్లు సినిమా నుండి బస్ స్టాప్ వరకు డీ రోడ్ వేయడం 98.0
7 వట్టినాగులపల్లి గ్రామం, గండిపేట్ వార్డు నెం. 126 లో ప్లాట్ నెం. 47 నుండి హెచ్.నెం. 3-1/171/116ూూ వరకు, ప్లాట్ నెం. 53 నుండి ప్లాట్ నెం. 125 వరకు, హెచ్.నెం. 3-1/41 నుండి ప్లాట్ నెం. 132 వరకు, అంగన్వాడీ నుండి ప్లాట్ నెం. 192 వరకు, లక్ష్మీ నిలయం హెచ్.నెం. 3-83/2, ఎదురుగా బాలాజీ కిరాణం, మెథడిస్ట్ చర్చి నుండి హెచ్.నెం. 3-3/82, హెచ్.నెం. 3-30/2 నుండి హెచ్.నెం. 3-3-371/1 వరకు మరియు వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం 166.8

ఈ అభివృద్ధి పనుల ద్వారా నార్సింగి, ఖానాపూర్, వట్టినాగులపల్లి, గండిపేట్ ప్రాంత ప్రజలకు రోడ్డు, పార్కు, లైబ్రరీ తదితర మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి.

పుష్కర పనుల్లో జాప్యానికి తావొద్దు!

భక్తులకు అన్ని వసతులు కల్పించాలి.. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలి
అధికారులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశం

హైదరాబాద్, నవంబరు 6: జన తెలంగాణ

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులను ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతోపాటు, పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.

గోదావరి పుష్కరాల నేపథ్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి తదితర ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా ప్రారంభం కావాల్సినవి, వివిధ దశల్లో కొనసాగుతున్న పనులపై శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ ఽ కమిషనర్ దేవాదాయ శాఖ శ్రీ ఎం .హనుమంతరావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ.బి. సత్య ప్రసాద్ లతో పాటు,ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ , ఇరిగేషన్ శాఖల అధికారులు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలు రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాధాన్యమైనవని, ధర్మపురి వంటి పుణ్యక్షేత్రాలకు రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రాకపోకలకు అనుగుణంగా రహదారులు, పుష్కర ఘాట్లు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు, వైద్య సదుపాయాలు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు తదితర మౌలిక వసతులను సమగ్రంగా కల్పించాలని సూచించారు.

పుష్కరాల పనుల్లో ఇరిగేషన్, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు (ఆర్అండ్‌బీ), దేవాదాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఒక శాఖ పనుల వల్ల మరో శాఖ పనులకు ఆటంకం కలగకుండా ముందస్తు కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

పనుల నాణ్యతలో రాజీ వద్దు

పుష్కరాల కోసం చేపడుతున్న ప్రతి పనికి సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మంత్రి సూచించారు. పూర్తయిన పనుల వివరాలు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతి, ఇంకా ప్రారంభం కావాల్సిన పనులు, వాటి అంచనా వ్యయం, పూర్తి చేయాల్సిన గడువులతో కూడిన నివేదికను సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు తరచూ పర్యటిస్తూ పనుల నాణ్యతను పరిశీలించాలని, కాంట్రాక్టర్లు నిర్దేశిత ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆదేశించారు.



ప్రత్యేకించి పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సురక్షితంగా పుణ్యస్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాల రూపకల్పనపై దృష్టి సారించాలని సూచించారు.

పుష్కరాల సమయంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, గోదావరి నది పరిశుభ్రతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు తాగునీరు, ఆహారం, విశ్రాంతి కేంద్రాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

ధర్మపురి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. పుష్కరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ధర్మపురి ప్రాంతంలో సుమారు రూ.226 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టే ప్రణాళికలో భాగంగా పుష్కర ఘాట్లు, రహదారులు, పార్కింగ్ తదితర సదుపాయాల కల్పనకు చర్యలు కొనసాగుతున్నాయి. ధర్మపురిలో సుమారు 470 మీటర్ల మేర కొత్త స్నాన ఘాట్ల అభివృద్ధి కూడా ప్రతిపాదిత పనుల్లో ఉంది.

జూన్ 26 నుంచి జూలై 7, 2027 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించనున్న నేపథ్యంలో, అప్పటిలోగా అన్ని శాశ్వత, తాత్కాలిక పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు.

మా డిమాండ్ కు తలొగ్గే ఎస్టీలకు ప్రత్యేక కమిషన్

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: నవంబర్ 6 జనతెలంగాణ

తెలంగాణ రక్షణ సేన డిమాండుకు తలొగ్గే ప్రభుత్వం ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కలిపి ఒకే కమిషన్‌గా ఏర్పాటు చేయడంతో అటు ఎస్సీలకు, ఇటు ఎస్టీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు తాము ప్రశ్నించామని గుర్తు చేశారు. సమాజంలో ఎస్సీలు, ఎస్టీలు ఎదుర్కొంటున్న సామాజిక, భౌగోళిక సమస్యలు పూర్తిగా వేర్వేరుగా ఉన్నాయన్నారు. నేటికీ ఎస్సీలు సమాజంలో పీడన, అణచివేత, దౌర్జన్యాలను ఎదుర్కొంటుంటే, మరోవైపు ఆదివాసీలను రకరకాల పేర్లతో అడవి నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. గిరిజనులు తమ అస్తిత్వమైన 'జల్-జంగల్-జమీన్'పై హక్కులను కోల్పోయే ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఆదివాసీలు, గిరిజన సమాజం అభ్యున్నతి కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం వారికి మంచి చేస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎస్టీ కమిషన్ గిరిజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలవాలని, వారి ఆత్మగౌరవాన్ని, విశిష్టమైన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించేలా పనిచేయాలని ఆకాంక్షించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం నవంబర్ 07, 2026

లక్డీకాపూల్‌లో కొత్తగా వన్-వే అమలుకు కసరత్తు

బైక్‌పై హైదరాబాద్ సీపీ సజ్జనర్ క్షేత్రస్థాయి పర్యటన
వన్ వే సాధ్యాసాధ్యాల పరిశీలన

హైదరాబాద్ నవంబర్ 6 జన తెలంగాణ

నిత్యం రద్దీగా ఉండే లక్డీకాపూల్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేసేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రణాళికలు రచిస్తోంది. ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు కొత్తగా వన్-వే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది.
ఈ మేరకు క్షేత్రస్థాయి పరిస్థితులు, వన్-వే సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు శుక్రవారం బైక్‌పై పర్యటించారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ డి.జోయెల్ డేవిస్, ఐపీఎస్, డీసీపీ-1 అవినాశ్ కుమార్, ఐపీఎస్ లతో కలిసి ద్వారకా హోటల్, పాత సైఫాబాద్ పీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, లక్డీకాపూల్ చౌరస్తా, ఓల్డ్ కంట్రోల్ రూమ్ జంక్షన్ పరిధిలోని రహదారుల స్థితిగతులను, వాహనాల రద్దీని ఆయన నిశితంగా పరిశీలించారు. ప్రమాదాల నివారణకు, వాహనాలు ఆగకుండా వెళ్లేందుకు వీలుగా పలు కీలక సూచనలు చేశారు.
ఈ ప్రతిపాదిత ప్రణాళిక ప్రకారం.. ఓల్డ్ కంట్రోల్ రూమ్ నుంచి రవీంద్రభారతి మీదుగా ఇక్బాల్ మినార్ వైపు వెళ్లి సికింద్రాబాద్ చేరుకోవాలనుకునే వాహనాలను రవీంద్రభారతి నుంచి నేరుగా అనుమతించకుండా.. హెచ్‌డీఎఫ్‌సీ, పాత సైఫాబాద్ పీఎస్, ఇక్బాల్ మినార్, సచివాలయం జంక్షన్ మీదుగా దారి మళ్లిస్తారు.
అలాగే నిరంకారీ జంక్షన్ నుంచి ఓల్డ్ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లాలనుకునే వాహనాలు నేరుగా హెచ్‌డీఎఫ్‌సీ జంక్షన్ వైపు వెళ్లకుండా.. పాత సైఫాబాద్ పీఎస్ వద్ద మళ్లించి ఇక్బాల్ మినార్ మీదుగా కుడి మలుపు తీసుకుని రవీంద్రభారతి ద్వారా



ఓల్డ్ కంట్రోల్ రూమ్ కు పంపనున్నారు.
ఇక సచివాలయం జంక్షన్, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ నుంచి పాత సైఫాబాద్ పీఎస్ వైపు వెళ్లే వాహనాలు నేరుగా కాకుండా.. ఇక్బాల్ మినార్ నుంచి రవీంద్రభారతి వైపు వెళ్లి, ఓల్డ్ కంట్రోల్ రూమ్ వద్ద యూ-టర్న్ తీసుకుని అసెంబ్లీ గేట్ నెం.3, రవీంద్రభారతి, హెచ్‌డీఎఫ్‌సీ మీదుగా పాత సైఫాబాద్ పీఎస్ వైపు వెళ్లేలా మార్గాలను ఖరారు చేశారు.
ఈ వన్-వే విధానం సజావుగా సాగేందుకు త్వరలోనే జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖలతో పాటు ఇతర భాగస్వామ్య విభాగాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు నగర సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొదట దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేసి, ఆ తర్వాతే శాశ్వత అమలుపై నిర్ణయం ఉంటుందన్నారు.
హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, సరళీకరణ కోసం ఇతర రద్దీ ప్రాంతాల్లోనూ అవసరాన్ని బట్టి వన్ వేల అమలును పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ట్రాఫిక్‌ను శాస్త్రీయంగా నియంత్రించేందుకు నిపుణులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా అన్ని చర్యలు చేపడతామన్నారు. మెరుగైన ట్రాఫిక్ నిర్వహణ, సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
లక్డీకాపూల్ పరిశీలన అనంతరం నగర సీపీ శ్రీ వీసీ సజ్జనర్ ఇప్పటికే వన్-వే అమల్లో ఉన్న కేబీఆర్ పార్క్ మార్గాన్ని పరిశీలించారు. అక్కడ వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగేలా, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆయన వన్-వే మార్గమంతా స్వయంగా బైక్‌పై తిరుగుతూ క్షేత్రస్థాయి పరిస్థితులను, ప్రస్తుత ట్రాఫిక్ నిర్వహణను నిశితంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేబీఆర్ పార్క్ మార్గంలో వాహనాలు ఆగకుండా సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెరుగుతున్న రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు ప్రస్తుతం ఉన్న వన్-వే మార్గానికి అదనంగా మరో ట్రాఫిక్ లేన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.
అదనపు లేన్ ఏర్పాటుకు ఆటంకంగా మారిన భూగర్భ పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు తదితర యుటిలిటీలను యుద్ధప్రాతిపదికన తరలించేందుకు సంబంధిత విభాగాలు తగిన చర్యలు తీసుకుంటాయని వివరించారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో వాహనదారుల ప్రయాణం సులభంగా సాగేలా.. ట్రాఫిక్ విభాగం, జీహెచ్‌ఎంసీ, నిర్మాణ సంస్థలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని స్పష్టం చేశారు.

హైదరాబాద్ జిల్లాలో 11 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాల ఏర్పాటు -- మలక్‌పేట్ మార్కెట్‌లో ప్రారంభించిన జఎజూ శశిధర్ రాజు

హైదరాబాద్, నవంబర్ 6 జన తెలంగాణ

ఇటీవల మార్కెట్‌లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 9 సర్కిళ్ల పరిధిలో మొత్తం 11 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.
ఇప్పటికే నగరంలో కొనసాగుతున్న సాధారణ హోల్‌సేల్ మరియు రిటైల్ బియ్యం విక్రయ దుకాణాలకు అదనంగా ఈ ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ కేంద్రాలు అదనపు విక్రయ సౌకర్యంగా పనిచేస్తూ, వినియోగదారులకు వివిధ రకాల బియ్యాన్ని సరసమైన ధరలకు కొనుగోలు చేసే మరో అవకాశాన్ని కల్పిస్తాయి. దీనివల్ల మార్కెట్‌లో బియ్యం లభ్యత పెరగడంతో పాటు వినియోగదారులకు ధరల పరంగా ఉపశమనం కలుగుతుంది.
ఈ కార్యక్రమంలో భాగంగా మలక్‌పేట్ మార్కెట్‌లో జఎజూ శ్రీ శశిధర్ రాజు ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ప్రారంభించారు.ఐ ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి (ణజూూ) కె. శ్రీనివాస్ మరియు సంబంధిత సర్కిళ్ల సహాయ పౌర సరఫరాల అధికారులు (ూజూూం) పాల్గొన్నారు.
బియ్యం రకాలు -- విక్రయ ధరలు (కిలోకు):ఐ

బియ్యం రకం	ధర
దొ	రూ. 66/-
=చీ= (తెలంగాణ సోనా)	రూ. 74/-
ఎమీ (జీూ=)	రూ. 79/-

ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాల వివరాలు:ఐ
1. మలక్‌పేట్ -- 2 కేంద్రాలు
2. యాకుత్‌పురా -- 1 కేంద్రం
3. చార్మినార్ -- 1 కేంద్రం
4. నాంపల్లి -- 1 కేంద్రం
5. మెహిదీపట్నం -- 2 కేంద్రాలు
6. అంబర్‌పేట్ -- 1 కేంద్రం
7. ఖైరతాబాద్ -- 1 కేంద్రం
8. బేగంపేట్ -- 1 కేంద్రం
9. సికింద్రాబాద్ -- 1 కేంద్రం

మొత్తం -- 11 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలు.
ఈ విక్రయ కేంద్రాలను బియ్యం మిల్లర్లు మరియు వ్యాపారుల సహకారంతో ఏర్పాటు చేసి, ప్రజలకు నిరంతరాయంగా బియ్యం సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి కేంద్రంలో బియ్యం రకాలు, విక్రయ ధరలు మరియు నిల్వల వివరాలను స్పష్టంగా ప్రదర్శించనున్నారు.
ఈ సందర్భంగా ణజూూ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, బియ్యం మిల్లర్లు, హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులు తగినంత నిల్వలను అందుబాటులో ఉంచుతూ, ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం సరఫరా చేయాలని కోరారు.
ప్రజలు ఈ ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, అధిక ధరలకు విక్రయించినా లేదా ఇతర అక్రమాలకు పాల్పడినా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, హైదరాబాద్ జిల్లాలో నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేందుకు పౌర సరఫరాల శాఖ నిరంతరం చర్యలు చేపడుతోంది.

వడ్లమన్నాడు ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి అనిల్ కైవసం..



వడ్లమన్నాడు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో టీడీపీ వడ్లమన్నాడు ఎంపీటీసీ సెగ్మెంట్ అభ్యర్థి పామర్తి నాగ అనిల్ గెలుపొందటమే కాకుండా అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకోనున్నారని ఆ ప్రాంత ఓటర్లు చెబుతున్నారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపులో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి అనిల్‌కు సైకిల్ గుర్తుతో పాటు జెడ్పీటీసీ అభ్యర్థి వర్రే బలరామకష్ణకు గాజుగ్లాసు గుర్తుకు అత్యధిక మెజార్టీలు రానున్నాయని అంటున్నారు. టీడీపీ మండల ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్‌బాబు, కూటమి నాయకులు మాదాసు శ్రీనివాసరరావు, గరికపాటి రాంబాబు, తోట ప్రసన్నాంజనేయులు, పామర్తి సత్తిబాబు, బాబి, పెన్నేరు శేఖర్ బలపరచటంతో మరింత మెజార్టీ రానుందని చెబుతున్నారు.

సీనియర్లకే మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి..!

బీజేపీకి అవకాశం దక్కుతుందా.?



నర్సాపురం పురపాలక సంఘ వైస్ " చైర్మన్ పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కూటమి నేతలు యోచిస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా జనసేన పార్టీ నుంచి ఓ సి సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి శైలజ భారీ మెజార్టీ తో గెలుపొందారు. దీంతో వైస్ చైర్మన్ పదవిని బిజెపి పార్టీ లో గెలుపొందిన బీసీసామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతను ఎంపి కచేయనున్నట్లు తెలిసింది. గెలిచిన వారిలో బిజెపి సీనియర్ నేత సంఘాని వెంకటేశ్వరరావు భార్య
పద్మజ్యోతి , పేర్లు ప్రధానంగా వినబడుతున్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన గతం లో మూడో వార్డు నాలుగో వార్డ్ లో పలు పర్యాయాలు అభ్యర్థిగా సేవలు అందించిన వారే బిజెపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ పార్టీకి విజయానికి కృషిచేసి పార్టీ ఆదేశాలకు కట్టుబడి నేతలుగా గుర్తింపు పొందిన వారే మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి పార్టీలో సముచిత స్థానం వారికి ఉన్నట్లు సమాచారం. బిజెపి పార్టీ నుంచి అనుభవం కలిగిన అభ్యర్థి పద్మజ్యోతి కి వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని ప్రచారం జోరుగా సాగుతుంది. అధిష్టానం ద్వారా ఎవరు ఎంపికవుతారనేది చూడాల్సి ఉంది. చైర్మన్ అభ్యర్థి మహిళ కావడం తో వైస్ చైర్మన్. పురుషులకు ఇస్తారని ప్రచారం లేకపోలేదు. ఈ చిక్కుముడి వీడాలంటే వేచి చూడాల్సిందే

వేంకటేశ్వరుని భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు.....

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి



ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిషాకాలతో పాటు బేడీ ఆంజనేయ స్వామివారి వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో మండు వేసవిలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందిళ్లతో పాటు మంచినీరు, అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

నరసాపురం పరిసర ప్రాంతాల్లో నేడు పవర్ కట్



నర్సాపురం గోదావరి మహా పుష్కరాల నేపథ్యంలో నరసాపురం 132 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో అక్టోబర్ 7న సాంకేతిక పనులు చేపట్టనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, ఆచంట, యలమంచిలి మండలాల ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఈఈ కె మధు కోరారు.

గుడ్లవల్లేరులో నేట్నించి ఉచిత మెగా వైద్య శిబిరం...



గుడ్లవల్లేరులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్లీ స్పెషాలటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

నల్లేరుపై నడకలా డోకిపర్రులో విజయం కూటమికే?





నల్లేరు మీద నడకలా డోకిపర్రులో కూటమి విజయ ఢంకా మోగించనుందని ఆ ప్రాంత ఓటర్ల నుంచి వాదనలు వినబడుతున్నాయి. శుక్రవారం జరిగే ఓట్ల లెక్కింపులో డోకిపర్రు 1, 2 టీడీపీ ఎంపీటీసీ సెగ్మెంట్ల అభ్యర్థులు రాజులపాటి వెంకటలక్ష్మి, తెల్లాకుల నాగలక్ష్మి విజయం సాధించనున్నారని స్థానికులు చెబుతున్నారు. వీరికి సైకిల్ గుర్తుకు వారితో పాటు జెడ్పీటీసీ అభ్యర్థి వర్రే బలరామకష్ణకు గాజుగ్లాసు గుర్తుకు ఒక్కో ఓటరు రెండేసి ఓట్లను వేసినట్లు అంటున్నారు. కూటమి నాయకులు పురిటిపాటి సుబ్బారెడ్డి, వీరమాచినేని శివప్రసాద్, శివాజీ రెడ్డి నాయకత్వాన రెండు ఎంపీటీసీలు గెలవనున్నాయని చెబుతున్నారు.

మోగిన పంచాయతీ ఎన్నికల నగారా!

నవంబర్ 26న మొదటి విడత పోలింగ్

గ్రామాల్లో ఎన్నికల సందడి షురూ!



గ్రామ పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొదటి విడత నవంబర్ 26న పోలింగ్ జరగనుండటంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతోంది. సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను దక్కించుకునేందుకు ఆశావహులు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. గ్రామాల్లో ఎవరికి వారు తమ అనుచరులతో సమాలోచనలు చేస్తూ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు తమ మద్దతుదారులను సమాయత్తం చేస్తున్నారు. గ్రామాల్లో అభ్యర్థుల బలాబలాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చలు జోరందుకుంటున్నాయి.నవంబర్ 26న జరిగే పోలింగ్ నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మరింత పెరగనుంది. ఓటరు తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందో వేచి చూడాలి.

మాచర్లలో 318 మంది ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను మాచర్ల తహసీల్దార్ బి. కిరణ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అల్లి సురేష్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు నమోదైన ఎమ్మెల్సీ ఓట్ల వివరాలను వారు వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 318 ఎమ్మెల్సీ ఓట్లు నమోదైనట్లు తెలిపారు. ఇందులో మాచర్ల రూరల్ మండలంలో 65 ఓట్లు, మాచర్ల పట్టణ పరిధిలో 253 ఓట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో కనీసం మూడు సంవత్సరాల పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ లేదా రెగ్యులర్ ప్రాతిపదికన పనిచేసిన ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు.
అదే విధంగా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు కూడా ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అర్హులని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించి ఓటు నమోదు చేసుకోవచ్చని వివరించారు.
ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని సూచించారు.
ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు ఓటర్ల జాబితాలో చోటు దక్కించుకునేలా అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు.

ఫణిబాబు గెలుపు...అంగలూరు అభివద్ధికి మలుపు?



అన్ని వర్గాల ఓటర్లు నిత్య సేవకుడు, యువనేత టీడీపీ అంగలూరు ఎంపీటీసీ అభ్యర్థి చిలుముల ఫణిబాబుదే శుక్రవారం ఓటర్ల లెక్కింపులో విజయమని ఆ ప్రాంత వాసుల వాదనలు వినబడుతున్నాయి. ఫణిబాబు గెలుపుతో అంగలూరు అభివద్ధికి మలుపు ఏర్పడనుందని ఓటర్లు ఆకాంక్షిస్తున్నారు. కూటమి నాయకులు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు, లింగం చిట్టిబాబు, బొర్రా ధన కోటేశ్వరరావు, ప్రసాద్, రాజు, మెరుగుమాల సుబ్రహ్మణ్యం(బాలు) బలపరచిన అంగలూరు సెగ్మెంట్ టీడీపీ అభ్యర్థి ఫణిబాబుకు సైకిల్ గుర్తుకు, ఆయనతో పాటు జెడ్పీటీసీ అభ్యర్థి వర్రె బలరామకష్ణకు గాజుగ్లాసు గుర్తుకు రెండు ఓట్లను వేసినట్లు ఆ ప్రాంత వాసుల నుంచి వాదనలు వస్తున్నాయి.

ఎన్నికల్లో కాసాని విజయం...ఆ ప్రాంత వాసులకు వరం?

ఎన్నికల కురుక్షేత్ర రణరంగంలో ఆ ప్రాంత ఆడబడుచు, కాసాని సుబ్బయ్య కుమార్తె, గుడ్లవల్లేరు -- 1 స్వతంత్ర అభ్యర్థి కాసాని మౌనిక సాయి విజయం ఆ ప్రాంత వాసులకే వరమన్న వాదనలు వస్తున్నాయి. శుక్రవారం ఓట్ల లెక్కింపులో గుడ్లవల్లేరు -- 1లో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి కాసాని మౌనికకు హార్మనియం పెట్టె గుర్తుకే అత్యధిక ఓట్లు రానున్నాయని స్థానికుల నుంచి వాదనలు వినబడుతున్నాయి. కాసాని శ్రీరామ్ నాయకత్వాన సెగ్మెంట్ అభివద్ధికి మౌనిక పాటు పడుతుందని ఆకాంక్షిస్తున్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి,

•రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 1 వేయి 734 పనులు చేపట్టగా 1 వేయి 175 పనులు పూర్తి కాగా 475 పనులు పురోగతిలో ఉన్నాయని, సమగ్ర శిక్ష పరిధిలో 4 వేల 266 పనులు చేపట్టగా 3 వేల 78 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో 25 పాఠశాలలకు 2 కోట్ల 49 లక్షల రూపాయల నిధులు విడుదల కాగా, ఇప్పటి వరకు 79.48 లక్షల రూపాయలు ఖర్చు చేసి 32 శాతం నిధుల వినియోగం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన 52 పనులలో 29 పూర్తి కాగా, మిగిలిన 23 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి త్రాగునీరు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు తదితర సదుపాయాలను పరిశీలించాలని, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన నీటిని నిరంతరాయంగా సరఫరా చేయాలని, అవసరమైన ప్రాంతాలలో బోర్ల మరమ్మతులు, ఫ్లషింగ్, లోతు పెంపు పనులు చేపట్టాలని, ప్రత్యామ్నాయ వనరులు లేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలో త్రాగునీటి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని, ఈ నెల 15 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి హ్యాండ్ పంపులు, బోర్లు, మోటార్లు, ఓపెన్ వెల్స్ తదితర నీటి వనరుల మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక ఆవాసాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.

వి బి జి రామ్ జి పథకం క్రింద చేపట్టే పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మార్చి నెలాఖరుకు 12 లక్షల పని దినాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలని తెలిపారు.

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులకు సంబంధించిన 6 కేటగిరీలలో 5 లక్షల 95 వేల 532 దరఖాస్తులు రాగా 5 లక్షల 57 వేల 289 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని, దరఖాస్తులను 360 డిగ్రీ డేటా ఇంటిగ్రేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లకు నూతన లోగోతో కూడిన స్టిక్కర్లు అతికించాలని, నూతన ఇందిరమ్మ ఇండ్లలో జరిగే వేడుకలను సోషల్ మీడియా ఖాతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. 2వ విడతలో భాగంగా మొత్తం 2 లక్షల ఇళ్ల కేటాయింపు లక్ష్యంలో 43 వేల 730 ఇండ్లకు మంజూరు ఇచ్చిన నేపథ్యంలో మిగిలిన అర్హుల గుర్తింపు, మంజూరు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తయిన, పూర్తికి చేరువలో ఉన్న 41 వేల 840 ఇళ్లను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, సీనరేజ్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 'మన ఇసుక వాహనం' యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని, సిమెంట్ బస్తాను 230 రూపాయలకే అందించే సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా దాదాపు 10 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. నిర్మాణ సామగ్రి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, నవంబర్ 4, 2026 నాటికి నివేదిక ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో 441 ప్రాజెక్టులకు సంబంధించి 4.05 లక్షల ఎకరాల సేకరణకు ప్రతిపాదించగా 3 లక్షల 30 వేల ఎకరాలకు అవార్డు జారీ జరిగిందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, భూముల స్వాధీనం, భూభారతిలో నమోదు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చేయూత పింఛన్లు, భూ సేకరణ పనులను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులను వేగవంతం చేయాలి,

• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,





జిల్లాలో భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం శిక్కం గ్రామంలో ప్రారంభమైన రీ సర్వేలో భాగంగా గ్రామ సరిహద్దుల నిర్ధారణ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టవలసిన పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం బెల్లంపల్లి మండలం టేకులబస్తీలో జి.ఓ. నెం.76 క్రింద చేపడుతున్న క్షేత్రస్థాయి విచారణ, సర్వే ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయి సర్వే పనులను వేగవంతం చేయాలని సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. బెల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి జి.ఓ. నెం.76 అమలు పురోగతి, సాదాబైనామా దరఖాస్తులు, భూభారతి, ఎస్ఐఆర్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, జి.ఓ. నెం.76 క్రింద దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జి.ఓ. 76 దరఖాస్తుల విచారణ వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి,

•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జి.ఓ. నెం.76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లు, డి-సెక్షన్ సూపరింటెండెంట్, డి ఎ ఓ మంచిర్యాల, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు, ఎస్టేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతిని సమీక్షించారు. దరఖాస్తుల వారీగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, తమ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో కామ్రేడ్ రాంరెడ్డి స్మారక స్థూపావిష్కరణ

•-నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నల్లవెల్లి రామిరెడ్డి

•-చివరి శ్వాస వరకు పార్టీకి జీవితం అంకితం

•రాంరెడ్డి స్మారక స్తూపావిష్కరణ చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి





ప్రజానాట్యమండలి కళాకారునిగా నల్లవెల్లి రాంరెడ్డి ప్రజలను చైతన్యం చేస్తూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నిర్విరామంగా కృషి చేశారని కమ్యూనిస్టు పార్టీకి కామ్రేడ్ నల్లవెల్లి రాం రెడ్డి చేసిన సేవలు మరువలేమని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో కామ్రేడ్ నల్లవెల్లి రాంరెడ్డి దశదినకర్మలో పల్లా వెంకటరెడ్డి పాల్గొని రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని పల్లా వెంకటరెడ్డి ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఆనాడు ప్రజానాట్యమండలి కళాకారునిగా రాం రెడ్డి ప్రజానాట్యమండలిలో నియోజకవర్గ అధ్యక్షులుగా,జిల్లా సహాయ కార్యదర్శిగా,కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యులుగా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా,నీటి సంఘం చైర్మన్ గా,సిపిఐ కందుకూరు గ్రామ శాఖ కార్యదర్శిగా ఆయన ఎన్నో సేవలందించారని కొనియాడారు.పార్టీ నిర్ణయించే కార్యక్రమాలలో కమ్యూనిస్టు పార్టీలో ఆయన ప్రస్థానం మొదలైననాటి నుండి పార్టీ నాయకునిగా ప్రజానాట్యమండలి కళాకారునిగా ఆయన చివరి శ్వాస వరకు విరామమెరుగని కమ్యూనిస్టుగా నల్లవెల్లి రాం రెడ్డి పార్టీలో కొనసాగడం గర్వించదగ్గ విషయమని అన్నారు.కమ్యూనిస్టు పార్టీలో ఆయన ఎప్పుడు ఏ కార్యక్రమం చేసిన ముందుండి పోరాటంలో భాగస్వామ్యం అయ్యేవారని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తిస్తూ ఆయన కుటుంబ సభ్యులు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పక్షాన కుటుంబ సభ్యులకు విప్లవ అభినందనలు తెలిపారు.

నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్,జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,సుదర్శన్ రెడ్డి,తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్,రంగారెడ్డి,నూనె రామస్వామి,మండల కార్యవర్గ సభ్యులు రవీంద్ర శర్మ, హుస్సేన్,నాయకులు శ్రీను, చక్రి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలి

•దంతాలపల్లి మండలంలో టీఎస్ జేయు నూతన మండల కమిటీ ఎంపిక

•టీఎస్ జేయు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పంతం సురేందర్



జర్నలిస్టుల సంక్షేమం కోసం సమష్టిగా నిరంతరం పోరాడుతూ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పంతం సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం దంతాలపల్లి కేంద్రంలోని టీఎస్ జేయూ మండల సమావేశం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శిజెల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆదేశానుసారం టీఎస్ జేయు స్టేట్ కౌన్సిల్ నెంబర్ పంతం సురేందర్ ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ చర్యలు తీసుకుంటోందని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లు జిల్లాలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించే విధంగా ఉద్యమించాలన్నారు. అదేవిధంగా నిరంతరం జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని ఆయన సూచించారు. అనంతరం

దంతాలపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అనపర్తి వీరన్న, కొండ వెంకన్న

దంతాలపల్లి టీఎస్ జేయు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనపర్తి వీరన్న గౌరవ అధ్యక్షులుగా భూపతి కాశయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా మిడతపల్లి సురేందర్ ప్రధాన కార్యదర్శిగా కొండ వెంకన్న, జిల్లా నాయకులు పంతం విజయేందర్ ను ఎంపిక చేయడం జరిగింది.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్., డిజిటల్ గవర్నెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి,





•కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే,

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్. లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను తెలుసుకోవాలని, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందికొండ జాతరకు నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



రేపు జరగనున్న కందికొండ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారిని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కందికొండ జాతర ప్రాముఖ్యతను, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఏర్పాట్లను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే కందికొండ జాతరను వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ గారికి అభినందనలు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

“చంద్రయాన్” సినిమా ట్రైలర్ రిలీజ్, ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న హిలేరియస్ అడ్వెంచర్ మూవీ

జన తెలంగాణ సినిమా

రాజు వెడ్స్ రాంబాయి సూపర్ హిట్ తర్వాత నిర్మాత వేణు ఊడుగుల తన సమర్పణలో “చంద్రయాన్” టైటిల్ తో మరో ఇంట్రెస్టింగ్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ చిత్రంలో శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సింబ స్క్రీన్ స్టోరీస్ బ్యానర్ పై ప్రవీణ్ మొలక నిర్మిస్తున్నారు. శ్రీనాథ్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. హిలేరియస్ అడ్వెంచర్ స్టోరీతో తెరకెక్కిన “చంద్రయాన్” సినిమా ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు “చంద్రయాన్” సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు.

ఈ ప్రపంచంలో కేవలం 5 దేశాలు మాత్రమే చంద్రుడి మీదకు తమ స్పేస్ క్రాఫ్ట్ లను పంపగలిగాయి. అలాంటి ప్రయత్నం మందమర్రి అనే చిన్న గ్రామంలో లెక్కలు, ఎక్కాలు రాని నలుగురు కుర్రాళ్లు చేస్తే ఎంత ఫన్నీగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఆ హ్యూమర్ ను సిల్వర్ స్క్రీన్ మీద చూపించబోతోంది “చంద్రయాన్” మూవీ. ఆ ఫన్ కు చిన్న శాంపిల్ ఇచ్చింది ట్రైలర్.

“చంద్రయాన్” ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – గూగుల్ సాయంతో రాకెట్ తయారుచేసి చంద్రుడి మీదకు వెళ్లేందుకు నలుగురు కుర్రాళ్లు ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఈ దెబ్బతో ఊరంతా తమ వైపు, ప్రపంచమంతా తమ ఊరి వైపు చూడాలనుకుంటారు. ఆ రాకెట్ లో ఇంధనం కోసం తవుడు, ఆ వాతావరణంలో బతుకుతుందో లేదో టెస్ట్ చేసేందుకు కోడిని అద్దెకు తీసుకొస్తారు. సైన్స్ కే ట్విస్టులు ఇచ్చే ఈ సైంటిస్టులు చేసే రాకెట్ ప్రయోగం ఊరికి కీడుగా గ్రామస్థులు భావిస్తారు. ఈ క్రమంలో ఊరిలో హత్య కేసు ఉదంతం వెలుగులోకి రావడం, బాబా భాస్కర్ క్యారెక్టర్ ను పరిచయం చేయడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. ఎవరూ తమ ప్రయత్నాన్ని నమ్మని, ప్రోత్సహించని పరిస్థితుల్లో తమకు దొరికిన వస్తువులతో ఈ నలుగురు కుర్రాళ్లు రాకెట్ ఎలా తయారుచేశారు? చంద్రయానం ఎలా చేశారు? అనే అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

నటీనటులు – శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ, తదితరులు



టెక్నీషియన్స్
కాస్ట్యూమ్ డిజైనర్ – శశి కోసూరి
ఎడిటర్ – పుల్లారావు దాసరి
ప్రొడక్షన్ డిజైనర్స్ – శ్రీధర్ మేస్త్రి, మందర్ పస్నేకర్
డీవోపీ – శ్రీనివాస. బి.
మ్యూజిక్ – హర్ష ప్రవీణ్
సమర్పణ – వేణు ఊడుగుల
ప్రొడ్యూసర్ – ప్రవీణ్ మొలక
స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, డైరెక్షన్ – శ్రీనాథ్ చంద్రశేఖర్
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కే మీడియా)

కమల్ హాసన్, ఎస్.యు. అరుణ్ కుమార్, ఆర్. మహేంద్రన్, ఆర్‌కేఎఫ్ఐ, టర్మరిక్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ మూవీ టైటిల్ ‘సండియార్’.. పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



జన తెలంగాణ సినిమా

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ ప్రస్తుతం ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫుల్ లెంగ్త్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (ఆర్‌కేఎఫ్ఐ), టర్మరిక్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో కమల్ హాసన్ గతంలో ఎన్నడూ చూడని రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు.

ఈ చిత్రానికి పవర్‌ఫుల్‌గా ‘సండియార్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కమల్ హాసన్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో, గ్రే గడ్డంతో, చిన్నగా కత్తిరించిన హెయిర్‌స్టైల్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. డార్క్ బ్రౌన్ షర్ట్ ధరించిన ఆయన ఓ వాహనం కిటికీకి ఆనుకుని, నేరుగా ముందుకు చూస్తూ ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్‌తో కనిపిస్తారు. ఆ వాహనంపై కనిపిస్తున్న రక్తపు మరకలు పోస్టర్‌కు రా అండ్ గ్రిట్టీ ఫీల్ తీసుకొచ్చాయి. వైలెన్స్ మధ్య సాగే ఓ బలమైన పాత్రలో కమల్ హాసన్ కనిపించబోతున్నారనే ఆసక్తిని ఈ పోస్టర్ కలిగిస్తోంది.

‘సండియార్’ అనే టైటిల్ వినగానే భయంలేని, ధైర్యవంతమైన, శక్తిమంతమైన వ్యక్తి గుర్తుకొస్తాడు. కమల్ హాసన్ పోషిస్తున్న పాత్రకు ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆయన ఇంటెన్స్ లుక్, ప్రశాంతంగా కనిపిస్తూనే భయపెట్టే బాడీ లాంగ్వేజ్.. రాజీ పడని మనస్తత్వం, బలమైన వ్యక్తిత్వం ఉన్న పాత్రను సూచిస్తున్నాయి. ఈ ఫస్ట్ లుక్‌తోనే సినిమాలోని పాత్రకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చారు. దీంతో యాక్షన్‌తో నిండిన ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.

‘సేతుపతి’, ‘చిత్తా’ వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.

ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. సునీల్ కె.ఎస్. సినిమాటోగ్రాఫర్‌గా, అన్బరివ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా, అమృతా రామ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. సి.ఎస్. బాలచందర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తుండగా, ఎస్. డిస్నీ కో-ప్రొడ్యూసర్‌గా ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.

ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు, కమల్ హాసన్ పవర్‌ఫుల్, ఫియర్స్ అవతార్‌లో కనిపించడంతో ‘సండియార్’ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

నటీనటులు: కమల్ హాసన్

సాంకేతిక బృందం:
రచన, దర్శకత్వం: ఎస్.యు. అరుణ్ కుమార్
నిర్మాతలు: కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్
బ్యానర్లు: రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్
పీఆర్ఓ: వంశీ-శేఖర్

అమెరికాలో ‘కాకా’ పాట్లు



కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో రూపొందుతున్న చిత్రం ‘కాకా’. ‘వాల్తేరు వీరయ్య’ విజయం తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్, నివేదా పేతురాజ్, అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పాటలతో ప్రచార పర్వానికి తెర లేపేందుకు చిత్ర వర్గాలు సిద్ధమవుతున్నాయి. దీనిలో భాగంగానే సంగీత దర్శకుడు తమన్ ఓ ఆసక్తికర కబురు వినిపించారు. డిసెంబరులో అమెరికాలో ఈ చిత్ర గీతాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ వేడుకలో చిరు కూడా పాల్గొననున్నట్లు స్పష్టత ఇచ్చారు. ఇది తండ్రీ – కూతురు అనుబంధాలతో ముడిపడిన ఓ భారీ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. చిరు ఇందులో రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 13న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి కూర్పు: ఆంటోని రూబెన్, ఛాయాగ్రహణం: విజయ్ కార్తీక్ కన్నన్.

బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల హీరోగా వింధ్యా ఫిల్మ్స్ ప్రొడక్షన్స్ నూతన చిత్రం ‘ఫన్’

నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభం.. నవంబర్ 12 నుంచి రెగ్యులర్ షూటింగ్

జన తెలంగాణ సినిమా

వింధ్యా ఫిల్మ్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి. సంతోషి రెడ్డి నిర్మాణంలో హేమంత్ కృష్ణ దర్శకత్వం వహించనున్న ఈ హారర్ కామెడీ చిత్రం “ఫన్” నేడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.

ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నవంబర్ 12 నుంచి ప్రారంభం కానుంది.ఈ సినిమాని వచ్చే ఏడాదిలో రిలీజ్ చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. కళ్యాణ్ పడాల హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సాహితి, అజయ్ ఘోష్, రవి శివ తేజ, వి.యశోర, సోనియా నాయుడు, జె.డి.వి ప్రసాద్, బేబీ జస్విత, మాస్టర్ హనీష్ ముఖ్య పాత్రలను పోషించానున్నారు.

ఈ సినిమాకి సంగీతం రామ్ గోపాల్ అందించనున్నారు. జి.ఎల్ బాబు కెమెరామెన్‌గా, క్రాంతి (ఆర్.కె.) ఎడిటర్‌గా పని చేయనున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన వరుస అప్డేట్‌లను అందించేలా మేకర్స్ ప్లాన్స్ చేస్తున్నారు.

నటీనటులు : కళ్యాణ్ పడాల, సాహితి, అజయ్ ఘోష్, రవి శివ తేజ, వి.యశోర, సోనియా నాయుడు, జె.డి.వి ప్రసాద్, బేబీ జస్విత, మాస్టర్ హనీష్ తదితరులు

సాంకేతిక బృందం
బ్యానర్ : వింధ్యా ఫిల్మ్స్ ప్రొడక్షన్స్
నిర్మాత : జి. సంతోషి రెడ్డి
దర్శకుడు : హేమంత్ కృష్ణ



సంగీతం : రామ్ గోపాల్
కెమెరా : జి.ఎల్. బాబు
ఎడిటర్ : క్రాంతి (ఆర్.కె.)
కొరియోగ్రాఫర్ : జె. చంద్ర కిరణ్
స్టంట్స్ : వై. రవి
పీఆర్వో : సాయి సతీష్
డిజిటల్ టీం : స్టార్ సర్కిల్

నిశ్చితార్థం పూర్తి... డిసెంబరులో వివాహం



యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారు. తన స్నేహితురాలు కిరణ్‌తో ఆయన కొత్త జీవితాన్ని ఆరంభించనున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో ఈ జంటకు ఇరు కుటుంబాల సమక్షంలో వివాహ నిశ్చితార్థం జరిగింది. కలిసి జీవితాన్ని పంచుకోనున్న ఈ జంట ఒకరికొకరు ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకలో చిరంజీవి, అల్లు అరవింద్ కుటుంబ సభ్యులతో పాటు కొందరు సినీ ప్రముఖులు, సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. డిసెంబరు 10న హైదరాబాద్‌లోనే వీరి వివాహం జరగనుంది. త్వరలోనే సాయి ‘ఎస్.వై.జి: సంబరాల ఏటిగట్టు’ చిత్రంతో సందడి చేయనున్నారు. ప్రస్తుతం తేజ కాకుమాను దర్శకత్వంలో ఓ కొత్త సినిమాలో నటిస్తున్నారు.

యువతని ఆలోచింపజేసేలా

సుడిగాలి సుధీర్ హీరోగా వేదవ్యాస్ తెరకెక్కించిన చిత్రం ‘గోట్’. చంద్రశేఖర్. ఎమ్ నిర్మించారు. దివ్య భారతి కథానాయిక. బ్రహ్మాజీ, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే కథానాయకుడు దుల్కర్ సల్మాన్ గురువారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత చంద్రశేఖర్ మాట్లాడుతూ.. “అందర్నీ అలరించే కథతో అన్ని రకాల వాణిజ్యాంశాల్ని మేళవించి ఈ చిత్రాన్ని రూపొందించాం. ఇందులో నేటి యువతని ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంది. సుధీర్ పాత్ర యువతరానికి బాగా కనెక్ట్ అయ్యేలా ఉంటుంది” అన్నారు. ఈ సినిమాకి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా.. మణిశర్మ నేపథ్య సంగీతం అందించారు.



శూర్పణఖ పాత్ర.. భారతీయురాలిగా గర్వపడుతున్నా: రకుల్

నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ‘రామాయణ’ నవంబరు 5న విడుదలై ప్రేక్షకాదరణ దక్కించుకుంటోంది. ఈ సినిమాలో నటి రకుల్ ప్రీత్‌సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించారు. తాజాగా ఆ అనుభవాన్ని తన సోషల్ మీడియాలో పంచుకున్నారు “శూర్పణఖ పాత్ర పోషించడం నా జీవితంలో ప్రత్యేకమైన ప్రయాణం. భారతీయుల సంస్కృతిలో భాగమైన రామాయణాన్ని ఇంత భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరించడం అద్భుతమైన అనుభూతినిచ్చింది. ఈ గొప్ప ఆలోచనను తెరపైకి తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీకి ప్రత్యేక ధన్యవాదాలు. భారత్ నుంచి ప్రపంచానికి ఓ అద్భుతమైన చిత్రాన్ని అందించాలన్న వారి తపన, కృషి నాకెంతో స్ఫూర్తినిచ్చాయి” అని ఆమె పేర్కొన్నారు. సహనటులు రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, రవిదూబే, కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్రబృందం మొత్తానికి ఆమె కృతజ్ఞతలు చెప్పారు. రోజూ నాలుగు గంటల పాటు తనను రెడీ చేసేందుకు కాస్ట్యూమ్ బృందాలు పడిన కృషిని రకుల్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం సినిమా మాత్రమే కాదని.. భారతీయురాలిగా తాను గర్వపడే మూమెంట్ అని ఆమె తన పోస్టులో రాసుకొచ్చారు.



‘రామాయణ’ ఆర్ట్ డైరెక్టర్ రమేశ్ అంధారే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నిర్మాణ విశేషాలను పంచుకున్నారు. “రావణుడి సింహాసనం తయారుచేయడానికి 24 క్యారెట్ల బంగారు రేకులను ఉపయోగించాం. దానికోసం రూ.కోటి ఖర్చయింది. సింహాసనం పూర్తవ్వడానికి నాలుగు నెలలు పట్టింది. శూర్పణఖ కోసం ప్రత్యేకంగా రథాన్ని రూపొందించాం. మూడు నెలల సమయం పట్టింది. ఈ రథం తయారీకి రూ.1.5 కోట్లు ఖర్చు పెట్టాం. “తెరపై కనిపించే ప్రతి వస్తువుకు 10 నుంచి 15 రకాల వెర్షన్లను సిద్ధం చేశాం. సినిమా కోసం మొత్తం 150 సెట్లు నిర్మించాం. ఎక్కువ భాగం ముంబయిలోని ఫిల్మ్ సిటీలోనే రూపొందించాం. సహజత్వం కోసం అవసరమైన సెట్లు, వస్తువులను నిజంగానే తయారు చేశాం” మరోవైపు, ఈ సినిమా కోసం ప్రత్యేకంగా 4 వేలకుపైగా ఆభరణాలను రూపొందించినట్లు డిజైనర్, ట్రైబ్ అమ్రపాలి సంస్థ సీఈఓ తరంగ్ అరోరా వెల్లడించారు. రావణుడి లంకను అత్యంత సంపదతో కూడిన రాజ్యంగా చూపించేందుకు ఆభరణాల రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775